

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 10 | డిసెంబర్ | 2025 | పేజీలు : 18





# ప్రలోభాల పర్వం



**తొలి విడత పోలింగ్ కు కేవలం ఒక రోజు మాత్రమే**

**ఓటర్ల ను మచ్చిక చేసుకునే పనిలో అభ్యర్థులు**

**ఎలాగైనా సరే గెలిచి తీరాలన్న ఆలోచనలో పోటీ దారులు**

**రసవత్తరంగా మారిన తొలి విడత పోరు**

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, డిసెంబర్ 9,

మేజర్ న్యూస్: పంచాయతీ ఎన్నికలు రసవత్తర స్థాయికి చేరుకున్నాయి. తొలి విడత పోలింగ్ బుధవారం కేవలం ఒకే రోజు మాత్రమే ఉంది. దీంతో మందు విందుతో ఓటర్ల ను ఖుషీ చేస్తున్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ఓటర్ల ను మచ్చిక చేసుకునేందుకు ప్రధాన పార్టీలు పావులు కదుపుతున్నాయి. చాలా చోట్ల అధికార కాంగ్రెస్, ప్రతి పక్ష బీఆర్ ఎస్ పార్టీ మద్దతుదారుల మధ్య పోటీ కనిపిస్తుండగా బిజేపి, స్వతంత్ర అభ్యర్థులు పోటీ లో కనిపిస్తున్నారు. ఎలాగైనా సరే ఎంత మిగతా 2లో..

### కాంగ్రెస్ బలపరిచిన

## సర్పంచ్ అభ్యర్థి మృతి

### నడివాడలో విషాదఛాయలు



మహబూబాబాద్ డిసెంబర్ 09మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నడివాడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి పోటిలో ఉన్న రాయపాటి బుచ్చిరెడ్డి 70 గుండెపోటుతో మిగతా 2లో..

## బాలుడి అదృశ్యం విషాదం

ట్రాక్టర్ కిందపడి మృతి

భయంతో మృతదేహాన్ని ఓసీ త్రీ మట్టి

గుట్టలో దాచిన డ్రైవర్ అరెస్ట్ 2లో..

## దొంతి సొంత మండలంలో నే

# కాంగ్రెస్ లో వర్గ పోరు!

### సర్పంచ్ బరిలో లో నలుగురు అభ్యర్థులు..!






చెన్నరావుపేట, డిసెంబర్ 9 మేజర్ న్యూస్ సూర్య: చెన్నరావుపేట మండల పరిధిలో కాంగ్రెస్ పరిస్థితి ముదిరి పాకాన పడింది. సర్పంచ్ పదవి కోసం నాలుగు వర్గాలుగా విడి పోయారు. మండల కేంద్రం లో అధికార పార్టీ నాయకులు నలుగురు తుది పోరులో నిలి చారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నర్సంపేట నియోజకవర్గమే మిగతా 2లో..



## మీ సంక్షేమమే

# మా ధ్యేయం...

**కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గుడ్ల శ్రీలత దేవేందర్ ను అధిక మెజారిటీతో గెలిపించాలి**

పంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

8 లో

## కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మృతి

మొదటి పేజీ తరువాయి..

మంగళవారం మృతి చెందారు.గ్రామపంచాయితీ మొదటి విడత ఎన్నికలలో భాగంగా మండలంలోని నడివాడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా బరిలో నిలిచారు. సోమవారం ఎన్నికల ప్రచారం ముగించుకొని ఇంటికి వచ్చిన బుచ్చిరెడ్డి గుండె పోటు తో మృతిచెందడంతో నడివాడ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## దొంతి సొంత మండలంలో నే కాంగ్రెస్ లో వర్గ పోరు!




మొదటి పేజీ తరువాయి..

కాకుండా,వరంగల్ జిల్లాని శాసించే స్థాయిలో ఉన్నప్పటికీ తన సొంత మండలంలోనె చుక్కెదురైందని చెప్పాలి.కాంగ్రెస్ మద్దతు దారుణిగా రాధారపు ప్రతాపరెడ్డి( నాగలక్ష్మి,టూత్ పేస్ట్ ) ని బరిలో నిలిపినప్పటికీ ఎమ్మెల్యే మాటను పెడచెవిన బెట్టి నన్నబోయి న రమేష్( కవిత, బ్యాట్ ) బొంత శీను( రజిత,టీవీ రిమోట్), బండి పద్మ ( ఫుట్బాల్) బరిలోనే నిలిచారు. ఉదయం నుంచి ఎవరికి వారు ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ బరిలోనే నిలిచారు. వారికి గుర్తులు కేటాయించడంతో కాంగ్రెస్ శ్రేణులు ఎవరికి ఓటు వేయాలో తెలవక సతమతమవుతున్నారు. ఈ మధ్యలో. సులభంగా గెలిచే సర్పంచ్ స్థానన్ని నాయకుల నడుమ సయోధ్య లేక ప్రతిపక్ష పార్టీకి మేలు జరిగే అవకాశం ఉంది.తన మార్క్ రాజకీయలతో జిల్లా ను శాసిస్తున్న మాధవ రెడ్డి సొంత మండలం లో పార్టీ లో 4 కుంపట్లు ఉండటం తో ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్టు తెలిసింది.గుర్తులు వచ్చినప్పటికీ మరి ఎమ్మెల్యే పిలిచి ఏమైనా సర్దిచెప్పి అందర్నీ ఒక్కతాటిపై నడిపించే ప్రయత్నం చేస్తారా. లేకపోతే ఇదే విధంగా ఎవరి దారిన వారిని వదిలేస్తారా అన్నది ప్రశ్నగా మిగిలింది?

## బాలుడి అదృశ్యం విషాదం

గణపురం రూరల్ డిసెంబర్ 09 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండలం ధర్మారావుపేటలో అదృశ్యమైన ఐదేళ్ల బాలుడి అదృశ్య ఘటన విషాదాన్ని మిగిల్చింది ఆదివారం సాయంత్రం అదృశ్యమైన బందెల రాకేశ్ (5) ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందాడని పోలీసులు మంగళవారం వెల్లడించారు. భయంతో మృతదేహాన్ని మట్టి డంపింగ్ ప్రదేశంలో దాచిన ట్రాక్టర్ డ్రైవర్ గంపల శంకర్ను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. స్థానిక ఎస్ఐ రేఖ అశోక్ కథనం ప్రకారం.. ధర్మారావుపేటకు చెందిన బందెల రాజు,రజిత ల చిన్న కుమారుడు రాకేశ్ ఇంటి వద్ద ఆడుకుంటుండగా,వరి కోత పనులకు బయలుదేరిన గంపల శంకర్ అతన్ని మరో బాలుడితో పాటు ట్రాక్టు ఎక్కించుకున్నాడు. ట్రాక్టర్ కదులుతుండగా రాకేశ్ ప్రమాదవశాత్తు టైర్ల కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదం జరిగిందన్న భయంతో శంకర్, బాలుడి మృతదేహాన్ని గన్నీ సంచీలో చుట్టి సమీపంలోని ఓసీ3 గని మట్టి డంపింగ్ యార్డ్లో పడేసి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. కాగా, రాకేశ్ ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు, గ్రామస్థులు శంకర్ను ప్రశ్నించగా అతని మాటల్లో పొంతనలేని సమాధానం రావడంతో వెంటనే రాకేశ్ తల్లిదండ్రులు గణపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన ఎస్ఐ అశోక్, డ్రైవర్ శంకర్ను అదుపులోకి తీసుకుని విచారించగా అతడు జరిగిన ప్రమాదాన్ని ఒప్పుకున్నాడు. శంకర్ చూపించిన ప్రదేశానికి సీఐ కరుణాకర్ ఆధ్వర్యంలో పోలీసులు, జేసీబీలతో మట్టిని తవ్వించి బాలుడి మృతదేహాన్ని బయటకు తీశారు. అనంతరం పంచనామా చేసి పోస్టుమార్టం కోసం జిల్లా ఆసుపత్రికి తరలించారు. బాలుడి మృతి ఘటనపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రలోభాల పర్వం



మొదటి పేజీ తరువాయి..

ఖర్చయినా సరే అనే రీతిలో ముందుకు సాగుతున్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. తొలి విడత పోలింగ్ కేవతం బుధవారం ఒక రోజు ఉండడంతో డబ్బులు కోసం మిత్రులు , బంధువుల వద్ద తీసుకోవడమో, లేదా అప్పు చేసేందుకు సైతం వెనుకాడటం లేదు. అరున్నరేళ్ల తరువాత జరుగుతున్న ఎన్నికలు కావడం తో ఎలాగైనా విజయం సాధించాలనే పట్టుదల తో ఉన్నారు. మందు విందుతో దావత్ లు చేస్తున్నారు. కొంత మంది ఏకంగా కిచెన్లు ఏర్పాటు చేసి విందులిస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు. దావత్లకు పంట పొలాలు, రహస్య ప్రదేశాలు ఎందుకుంటున్నారు. మద్దతు దారులు చేజారి పోకుండా జాగ్రత్త పడుతున్నారు. కొందరైతే ఓటకు ఇంతని లెక్కలేసి పంపిణికి సిద్ధమైనట్లు వార్తలు వస్తున్నాయి. కొన్ని గ్రామాల్లో ఇళ్లకు నేరుగా మద్యాన్ని, డబ్బులు చేరవేస్తున్నట్లు సమాచారం. తొలి విడత ప్రచారం ముగియడంతో ప్రలోభాల పైనే దృష్టి పెట్టినట్లు సమాచారం. గతంలో ఎన్నికలకు ఒక రోజు ముందు క్వార్టర్ లేదా హాఫ్ బాటిల్ పై లిక్కర్ ఓటర్ల ఇళ్ల కు పంపించే వారు. ఇప్పుడు ఆ పరిస్థితి పూర్తిగా మారి పోయింది. షెడ్యూల్ విడుదలైన ప్పటి నుండి మందు పార్టీలు మొదలయ్యాయి. ఎలగైనా గెలవాలనే కసీతో ఉన్న అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు పోటా పోటీగా కొనుగోలు చేసి పంచుతున్నారని పలువురు పేర్కొంటున్నారు. అయితే ఈ ఎన్నికలు పార్టీ రహితంగా జరుగుతున్న ప్రతి అభ్యర్థి ఏదో ఒక పార్టీ కి అనుబం. దంగానే బరిలోకి దిగారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ దారుల ప్రవర్తన , స్నేహభావం, అందుబాటులో ఉండే వారికి ఓటర్లు అదరిస్తారు. అయినా ప్రలోభాలు కొనసాగుతున్నాయనే ఆయా గ్రామాల నుండి పలువురు వ్యక్తం చేస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

**స్వతంత్ర అభ్యర్థులు గెలిస్తే పార్టీలోకి తీసుకోం**

**ప్రతిపక్షాలతో చేతులు కలిపిన ఓ వర్గం నాయకులు**

**పరకాల ఎమ్మెల్యే - రేవూరి ప్రకాష్ రెడ్డి**

**మచ్చాపూర్ లో ప్రచారంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు అయూబ్**

గీసుగొండ డిసెంబర్ 09 మేజర్ న్యూస్ (సూర్య)కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని శాయంపేట హవేలీ,ఊకల్ హవేలీ,మరియాపురం, గంగదేవిపల్లి, కొనాయిమాకుల,ఎలుకుర్తి హవేలీ,మచ్చా





పూర్, గీసుగొండ గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల తరపున పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తానని అన్నారు.కాంగ్రెస్ పార్టీలోనే ఒక వర్గానికి చెందిన కొంతమంది నాయకులు ప్రతిపక్ష పార్టీలతో చేతులు కలిపి కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించాలని చూస్తున్నారని అన్నారు. స్వతంత్ర అభ్యర్థులు గెలిచిన వారిని పార్టీలోకి తీసుకునే ప్రసక్తే లేదని,కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థుల విజయమే గ్రామాల అభివృద్ధికి దారితీస్తుందని చెప్పారు. పంచాయతీ ఎన్నికలు గ్రామాల భవిష్యత్తును నిర్ణయిస్తాయని,అభివృద్ధి కోసం నిజాయితీగా పనిచేసే నాయకులను గెలుపులోకి తెచ్చాలని గ్రామస్తులను కోరారు.కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.గ్రామాల్లో మంచి పాలన,అబివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు గంగదేవి పల్లి(కూసం స్వరూప రమేష్), మరియాపురం(అర్పితారెడ్డి ),బొడ్డుచింతపల్లి (కేదాసి రజిత మోహన్ ),మచ్చాపూర్ (శ్రీలత రవికుమార్),ఊకల్ (కకేర్ల సుభాష్),కొనయమాకుల(వజ్ర రాజు),గీసుకొండ (చాడ కొమరారెడ్డి), వార్డు సభ్యులు ,నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## మొదటి విడత ఎన్నికల పోలింగ్ సిబ్బంది

## మూడవ ర్యాండమైజేషన్ పూర్తి



ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 9 (మేజర్ న్యూస్): గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో మొదటి విడత ఎన్నికలు జరుగనున్న గోవిందరావుపేట, ఎస్ఎస్ తాడ్వాయి, ఏటూరు నాగారం మండలాల పోలింగ్ సిబ్బంది మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి.ఎస్., జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ సమక్షంలో నిర్వహించారు. ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ నిర్వహించిన ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్లు నిశితంగా పరిశీలించారు. ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. అయితే నామినేషన్ల ఉపసంహరణ నాటికే ఏకగ్రీవమైన సర్పంచ్, వార్డు స్థానాలతో కూడిన గ్రామ పంచాయతీలకు పోలింగ్ జరపాల్సిన అవసరం లేకపోవడం వల్ల ర్యాండమైజేషన్ ప్రక్రియ నుండి మినహాయింపు కల్పించారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, ర్యాండమైజేషన్ ద్వారా స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేశారు. మొదటి విడతలో 379 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎన్నికలు జరుగనుండగా, 20 శాతం అదనంగా సిబ్బందిని రిజర్వ్ లో ఉంచుతూ ర్యాండమైజేషన్ జరిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





### పోలింగ్ కేంద్రం పరిసరాల్లో

# నిషేధాజ్ఞలు అమలు

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



హనుమకొండ, డిసెంబర్ 9, మేజర్ న్యూస్ సూర్య: గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతల నిర్వహణలో భాగంగా ఈ నెల 11వ తారీకును వరంగల్, హన్మకొండ, జనగామ జిల్లాల పరిధిలో జరిగే మొదటి విడత గ్రామ పంచాయితీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ జరిగే ప్రాంతాల్లో శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో బి.ఎన్.ఎస్. ఎస్ సి. ఆర్. పిసి 163 ప్రకారం ప్రజలు ఐదుగురు అంతకంటే ఎక్కువ మంది గుంపులు గా చేరడం నిషేధించినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. ఈ నిషేధం బుధవారం అనగా 10 తేదీ ఉదయం 6 గంటల నుండి 11 వ తేది రాత్రి 8 గంటల వరకు అమలులో ఉంటుందని తెలిపారు. ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ హెచ్చరించారు.

## వెల్లంపల్లిలో బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

### రింగు గుర్తుకు ఓటు వేసి మనోహర్ ను గెలిపించాలి

### పరకాల పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి



పరకాల, డిసెంబర్ 9 మేజర్ న్యూస్ సూర్య: వెల్లంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి ఏకు మనోహర్కు మద్దతుగా మంగళవారం బిఆర్ఎస్ పరకాల పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పరకాల పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి మాట్లాడుతూ రింగు గుర్తుకు ఓటు వేసి మనోహర్ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. పదేళ్ల బీఆర్ఎస్ పరిపాలనలో పరకాల నియోజకవర్గ అభివృద్ధి, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చేసిన సేవలను ప్రజలు స్మరించుకోవాలన్నారు. గ్రామాభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ అభ్యర్థికి విజయం చేకూర్చాలని ఆమె అన్నారు. ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోత..కుట్టు..లేకుండానే ఆపరేషన్

## వేసెక్టమీ ఆపరేషన్ కు పురుషులు ముందుకు రావాలి

## జిల్లా వైద్యాధికారి - డాక్టర్ సాంబశివరావు

గీసుగొండ డిసెంబర్ 09 మేజర్ న్యూస్ (సూర్య)కోత కుట్టు లేకుండా వేసెక్టమీ చేయించుకున్న పురుషుడు గంటలోపే ఇంటికి వెళ్లొచ్చని జిల్లా వైద్యాధికారి డాక్టర్ సాంబశివరావు తెలిపారు.మంగళవారం గీసుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన కుటుంబ నియంత్రణ శిబిరాన్ని జిల్లా వైద్యాధికారి సాంబశివరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శస్త్రచికిత్స వల్ల ఎలాంటి నొప్పి,ఇతర సమస్యలు ఉండవని,అన్ని పనులు చేసుకోవచ్చున్నారు.ఏదైనా ప్రత్యేక పరిస్థితుల్లో వేసెక్టమీ చేయించుకున్న పురుషుడు తిరిగి పిల్లలను కావాలనుకుంటే రీకానలైజేషన్ శస్త్ర చికిత్సతో ఎలాంటి ఇబ్బంది లేకుండా చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. శిబిరంలో 22 మంది పేరు నమోదు చేసుకోగా డాక్టర్ కృష్ణారావు ఆధ్వర్యంలో శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డా.ప్రకాష్,కొమురయ్య,కార్యక్రమ అధికారి విజయకుమార్,మండల వైద్యాధికారులు శౌర్య శరణ్య,అరుణ్ కుమార్, సదానందం,స్థానిక వైద్య సిబ్బంది పాల్గొన్నారు.





# పరకాల బ్లడ్ బ్యాంక్ ఉద్యోగుల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి

## పరకాల బ్లడ్ బ్యాంక్ ఉద్యోగుల ఆధ్వర్యంలో

## మెమోరాండం

పరకాల, డిసెంబర్ 9, మేజర్ న్యూస్ సూర్య: నేషనల్ హెల్త్ మిషన్ లో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు 3 నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పరకాల బ్లడ్ బ్యాంక్ ఉద్యోగులు సూపరింటెండెంట్ కి వినతిపత్రం అందించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ హెచ్ ఎం జె ఎ సి ఇచ్చిన పిలుపుతో బుధవారం నుంచి ఆన్లైన్ డేటా ఎంట్రీ పనులు తో పాటు ఇతరాత్ర పనులు తాత్కాలికంగా నిలిపి వేసినట్లు తెలిపారు. తమ సమస్యలు పరిష్కరించి, పెండింగ్ వేతనాలు చెల్లించే వరకు ఆన్లైన్ పనులు , ఇతరాత్ర పనులు చేయమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పరకాల బ్లడ్ బ్యాంక్ ఉద్యోగులు పి ప్రమీల, ప్రశాంత్ చల్లా రోజా ,బత్తుల విష్ణుమూర్తి , రమేష్ పాల్గొన్నారు.





# తెలంగాణ స్ఫూర్తి తరతరాల పాటు వికసించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన కలెక్టర్



భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 09 మేజర్ న్యూస్: తెలంగాణ స్ఫూర్తి తరతరాల పాటు వికసించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.మంగళవారం ఐడిఓసి కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో ఐక్యత, ఆత్మగౌరవాన్ని పెంపొందించే ప్రతీకగా తెలంగాణ తల్లి నిలుస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధిలో ప్రతి వ్యక్తి పాత్ర ఎంతో ముఖ్యమని కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డిఓ రవి, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మూడు మండలాల్లో సైలెంట్ పీరియడ్

### ఎన్నికలకు 48 గంటలు ముందు నుండి అమలు

### జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్



ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 9 (మేజర్ న్యూస్): గ్రామ పంచాయతీ మెదటి విడత ఎన్నికలకు 9వ తేది సాయంత్రం 5 గంటలకు ప్రచా రానికి తెరపడనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ ముగియడానికి 44 గంటల ముందు నుండి ఆయా మండలాల్లో సైలెన్స్ పీరియడ్ అమలులోకి వస్తుందని తెలిపారు. పోలింగ్ ముగిసే వరకు ఎలాంటి బహిరంగ సభలు, ర్యాలీలు, ఊరేగింపులు, ఏ విధమైన ప్రచారాలు నిర్వహించరాదని ఆయన స్పష్టం చేశారు. ఈ కాలంలో బయట నుండి వచ్చిన వ్యక్తులు సంబంధిత గ్రామ పంచాయతీ పరిధిలో ఉండకూడదని తెలిపారు. సైలెన్స్ పీరియడ్లో ప్రజలు గుంపులుగా చేరరాదని స్పష్టం చేశారు. పోలింగ్కు ముందు, పోలింగ్ సమయంలో యంత్రాంగం పటిష్ఠ పర్యవేక్షణ చేపట్టాలని, ఎలాంటి ఎన్నికల ఉల్లంఘనలు జరుగకుండా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని, ఏదేని ఉల్లంఘన జరిగినట్లు గమనిస్తే ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తగు చర్యలు తీసుకోవాలని అన్ని విభాగాల నోడల్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలు పాటించాలని ఆయన స్పష్టంచేశారు.

# పారదర్శకంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలి

### జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### పీ.ఓ.లకు నిర్వహిస్తున్న

### శిక్షణ తరగతులను పరిశీలించిన కలెక్టర్





గీసుగొండ డిసెంబర్ 09 మేజర్ న్యూస్ (సూర్య): ఎన్నికల్లో ఎంతో ప్రాధాన్యతగల పోలింగ్ విధులను ప్రిసైడింగ్ అధికారులు సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.మంగళవారంగీసుగొండ,సంగెం జెడ్పిహెచ్ఎస్ లో జిల్లాలో రెండవ విడతలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ తరగతులను కలెక్టర్ పరిశీలించి విధులకు సంబంధించి కీలకమైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియలో పీ.ఓ లు క్రియాశీలకంగా వ్యవహరించాల్సి ఉంటుందని అన్నారు. నిబంధనలు పక్కాగా పాటిస్తూ పోలింగ్ ప్రక్రియను సాఫీగా నిర్వహించాలని,ఏ చిన్న తప్పిదానికి ఆస్కారం కల్పించకూడదని సూచించారు. సమయ పాలనను పాటిస్తూ,సకాలంలో నిర్దేశించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమ నిబంధనలు, మార్గదర్శకాలను అధికారులు తప్పకుండా పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి రమేష్,ఎంపిడిఓ కృష్ణవేణి,తహశీల్దార్ రియాజుద్దీన్,ఎం పిఓలు,మాస్టర్ ట్రైనర్,పిఓలు తదితరుల పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని



ములుగు, సూర్య ప్రతినిధి డిసెంబర్ 9 (మేజర్ న్యూస్): రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు మొదటి విడత పోలింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుండి మొదటి దశ ఎన్నికలు నిర్వహణపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఎస్పి, సాధారణ, వ్యయ పరిశీలకులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా, మొదటి విడత పోలింగ్ ఈ నెల 11న నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. రాష్ట్రంలో మొదటి విడతలో 3,834 గ్రామ పంచాయతీల్లో సర్పంచులకు, 27,628 వార్డులకు ఎన్నికలు జరగనున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 37562 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు, 56,19,430 మంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకొనున్నట్లు అన్నారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి 12,960 మంది, వార్డులకు 65,455 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు ఎన్నికల కమిషనర్ తెలిపారు. ఓటరు స్లిప్పు కేవలం సమాచారం కోసమే, దీనిని గుర్తింపు పత్రంగా పరిగణించరని, ఓటు వేయడానికి ఓటరు జాబితాలో పేరు ఉండటం తప్పనిసరి అన్నారు. ఓటర్లు తమ గుర్తింపు కోసం ఎపిక్ కార్డు (ఓటరు ఐడి) లేదా రాష్ట్ర ఎన్నికల సంఘం అనుమతించిన ఈ క్రింది 18 ప్రత్యామ్నాయ పత్రాలలో ఏదో ఒక దానిని చూపించవచ్చని స్పష్టం చేశారు. ఆధార్ కార్డు, పాస్పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, బ్యాంక్/పోస్ట్ ఆఫీస్ పాస్బుక్ (ఫోటోతో), రేషన్ కార్డు (ఫోటోతో), పట్టాదారు పాస్బుక్,ఉపాధి హామీ జాబ్ కార్డు,దివ్యాంగుల ధృవీకరణ పత్రం (ఫోటోతో), పెన్షన్ పత్రాలు, మొదలగునవి చూపించి, ఓటు వేయవచ్చని అన్నారు.పోలింగ్ ప్రారంభానికి ఒక గంట ముందు ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించబడుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రం లోపలికి మొబైల్ ఫోన్లు అనుమతించబడవని, పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో ప్రచారం నిషేధించబడినట్లు తెలిపారు. పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందు నుండి మద్యం అమ్మకాలు, పంపిణీ పై నిషేధం అమలులో ఉంటుందన్నారు. పోలింగ్ ముగిసిన వెంటనే, పోలింగ్ కేంద్రాలలోనే ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవుతుందని, ఫలితాల ప్రకటన అనంతరం వెంటనే ఉప-సర్పంచ్ ఎన్నిక నిర్వహించబడుతుందని తెలిపారు. ఓటర్లందరూ తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ తెలిపారు. ఉదయం 7 నుంచి మధ్యాహ్నం వంటి గంట వరకు పోలింగ్, 2 గంటల తర్వాత తదుపరి వెంటనే కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించాలని ఎన్నికల కమిషనర్ సూచించారు. సమీక్షలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ, మొదటి దశలో జరుగనున్న 3 మండలాల్లో ఎన్నికలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ మొదటి విడత ఎన్నికలు జరుగనున్న 3 మండలాలకు మూడవ విడత ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశామన్నారు. ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పుల పంపిణీ చేసినట్లు తెలిపారు. శాంతియుత, స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ వీడియో సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్ రావు, డిపిఓ శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల నిర్వహణలో స్టేజ్-2 ఆర్ఓల పాత్ర కీలకం

### జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ఏటూరునాగారం,డిసెంబర్ 9,మేజర్ న్యూస్ సూర్య:రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సర్పంచ్,వార్డు సభ్యుల స్థానాలకు జరుగనున్న ఎన్నికల నిర్వహణలో స్టేజ్ 2 ఆర్ ఓ ల పాత్ర కీలకమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలసి స్థానిక సంస్థల ఎన్నికల సామాగ్రినీ తనిఖీ చేశారు. అనంతరం మొదటి విడత ఎన్నికల నిర్వహణలో భాగంగా స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మూడు విడతలుగా సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎన్నికల నిర్వహణ, ఓట్ల లెక్కింపు, ఉప సర్పంచ్ ఎన్నిక ప్రక్రియను ప్రశాంతంగా, పూర్తి పారదర్శకంగా జరపాలని సూచించారు. ఎలాంటి పొరపాట్లకు, వివాదాలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ జరిగేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలన్నారు. అధికారులు తమకు కేటాయించిన గ్రామపంచాయతీలలో పోలింగ్ ఎన్నికల కొరకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని, పంపిణీ కేంద్రం నుండి సామాగ్రి, సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు తరలించాలన్నారు. పోలింగ్ రోజున ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఎన్నికలు నిర్వహించి అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్ల లెక్కింపు చేపట్టాలని తెలిపారు. మొదట వార్డు సభ్యుల స్థానాలకు, అనంతరం సర్పంచ్ స్థానానికి ఓట్ల లెక్కింపు చేపట్టి, ఉప సర్పంచ్ ను ఎన్నుకోవాలని వివరించారు. ఎన్నికలలో ఉపయోగించే సామాగ్రి కవర్లు, పోలింగ్ కేంద్రాలలో కుర్చీలు, వెలుతురు సక్రమంగా ఉండేలా పర్యవేక్షించాలన్నారు. కౌంటింగ్ ముందు పిఒ డైరీ, బ్యాలెట్ పేపర్, అకౌంట్ పేపర్ సీల్, అకౌంట్ స్టాట్యూటరీ, నాన్ స్టాట్యూటరీ కవర్లను పరిశీలించి ఏజెంట్ల సమక్షంలో కౌంటింగ్ చేపట్టాలని తెలిపారు. జోనల్ అధికారులను సమన్వయం చేసుకుంటూ ఓట్ల లెక్కింపు సమయంలో పారదర్శకంగా వ్యవహరించాలని, పోలింగ్ కేంద్రంలో శాంతిభద్రతలను పర్యవేక్షించాలని ఆదేశించారు. కార్యక్ర మంలో నోడల్ ఆఫీసర్, ఎంపిడిఓ, తహసిల్దార్, స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.



# ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా పరిశీలకులు శివకుమార్ నాయుడు

### మూడో ర్యాండమైజేషన్ పూర్తి చేసిన అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎన్నికల పరిశీలకులు శివ కుమార్ నాయుడు, కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ, డిసెంబర్ 9, మేజర్ న్యూస్ సూర్య: గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని గ్రామపంచాయతీ ఎన్నికల హనుమకొండ జిల్లా సాధారణ పరిశీలకులు శివకుమార్ నాయుడు అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో మొదటి విడత మండలాల్లో మూడో ర్యాండమైజేషన్ పూర్తి చేసిన అనంతరం కలెక్టర్ స్నేహ శబరీష్, అధికారులతో కలసి ఎన్నికల పరిశీలకులు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరిష్ మా ట్లాడుతూ ఈనెల 11న మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహించే భీమదేవరపల్లి ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల్లో పోలింగ్ కేంద్రాలలో ఏర్పా ట్లను పూర్తి చేశామని తెలిపారు. ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాలలో ఏర్పా ట్లను ఆర్వోలు వెళ్లి పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణకు బ్యా లెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఇతర పోలింగ్ సామగ్రిని ఇప్పటికే ఆయా మండల కేంద్రాలకు తరలించినట్లు తెలిపారు. పోలింగ్ రోజున ఈ మూడు మండలాలకు సెలవు దినంగా ప్రకటించినట్లు పేర్కొన్నారు. బ్యాలెట్ పేపర్ తనిఖీ చేయాలని ఎంపీడీవోలు, స్పెషల్ ఆఫీసర్లకు ఆదేశించినట్లు తెలిపారు. ఎన్నికల సామగ్రి, ఏర్పాట్లును పరిశీలించి వాటి నివేదికను అందజేయాలని అధికారులకు తెలియజేశామని తెలిపారు. సర్పంచ్, వార్డు స్థానాలకు సంబంధించి ప్రతి వార్డు బ్యాలెట్ పేపర్ ను తనిఖీ చేయాలని సూచించారు. బ్యాలెట్ పేపర్లు సరిగా ఉన్నాయా లేదా అని చెక్ చేసుకోవాలని అన్నారు. ఎన్నికల సామగ్రి, సిబ్బంది తరలింపునకు సరిపోను ఏర్పాటు చేసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పటిష్ట ఏర్పాట్లను చేయాలన్నారు. పోలింగ్ రోజున పోలింగ్ సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండ చర్యలు చేపట్టాలని, పోలింగ్ అనంతరం కౌంటింగ్ జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. సమావేశంలో జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై.వి. గణేష్, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, డిఆర్డిఓ మేన శ్రీను, జడ్పీ సీఈవో రవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## పోలింగ్ సిబ్బందికి మూడో విడత ర్యాండమైజేషన్



భూపాలపల్లి, సూర్య ప్రతినిధి డిసెంబర్ 09 మేజర్ న్యూస్: మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ సిబ్బందికి మూడో విడత ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని సాధారణ ఎన్నికల పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు మాట్లాడుతూఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ టి పోల్ పోర్టల్ ద్వారా మొదటి విడత ఎన్నికల విధులు నిర్వహించే పిఓ, ఓపిఓలకు మూడో విడత ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు తెలిపారు.భూపాలపల్లి డివిజన్ పరిధిలోని గణపురం, రేగొండ, కొత్తపల్లి గోరి, మొగుళ్లపల్లి మండలాలలోని 73 గ్రామ పంచాయతీలు, 559 వార్డులకు పోలింగ్ విధులు నిర్వర్తించే 855 ప్రిసైడింగ్ అధికారులు,1084 మంది ఓపిఓలకు ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించినట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీపీఓ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ కలెక్టరేట్ లో ఘనంగా తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

### విగ్రహావిష్కరణ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్




హనుమకొండ , డిసెంబర్ 9 ,మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహ విష్కరణ కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం సందర్భంగా ప్రత్యేక వేదికను ఏర్పాటు చేశారు. విగ్రహావిష్కరణ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ గీతంతో కలెక్టరేట్ ప్రాంగణం మార్మోగింది. కలెక్టరేట్ ను సందర్శించే ప్రజలకు, అధికారులకు విగ్రహం ప్రేరణగా నిలుస్తోంది. తెలంగాణ గౌరవం, సాం ప్రదాయాలు, సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించేలా ఈ ఆవిష్కరణ జరిగింది. కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై. వి. గణేష్, డిఆర్డివో మేన శ్రీను, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, డిటిఓ శ్రీనివాస్ కుమార్, జిల్లా అధికారులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.




# మూర్ఖులకు అభివృద్ధి పనులు కనిపించవు

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి



జఫర్ ఘడ్ డిసెంబర్ 9 మేజర్ న్యూస్ సూర్య: మూర్ఖులకు అభివృద్ధి పనులు కనిపించవని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం మండలం లోని కూనూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గెలు పించాలని కోరుతూ నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కునూరులో రాజయ్యకు మొహం చెల్లకనే వేరే వాళ్ళను పంపించడాని విమర్శించారు. వచ్చిన వ్యక్తి కడియం శ్రీహరి ఎం చేశాడు అంటున్నాడు.... మూర్ఖులకు గ్రామంలో జరిగిన అభివృద్ధి కనిపించదని అన్నారు. కునూరు గ్రామం అభివృద్ధి చెందింది అంటే అది కడియం శ్రీహరి ద్వారానే జరిగిందని తెలిపారు. కునూరు గ్రామానికి నాలుగు వైపులా బిటీ రోడ్లు వచ్చాయంటే



కడియం శ్రీహరి వల్లనే వచ్చాయని కునూర్ లో ఓటు అడిగే హక్కు ఒక్క కడియం శ్రీహరికే ఉందని తెలిపారు. అధికారంలో ఉన్ననాడు ఎవరిని ఎలా మోసం చేయాలి, పనులు అమ్ముకోవాలి, పదవులు అమ్ముకోవాలి, పథకాలు అమ్ముకోవాలనే చూశారని అన్నారు. గతంలో రాజయ్యతో కలిసి కునూరుకు వచ్చినప్పుడు మహిళలు చెప్పులు, చీపుర్లతో తిరగబడ్డారాని అప్పుడు నేను మహిళలకు సర్ధిచెప్పి ఆపానని అన్నారు. గీకుడు, గోకుడు అలవాటు నాకు లేదని, 30ఏళ్లుగా నీతి, నిజాయితీతో పని చేస్తున్నాని వెల్లడించారు. మాయ మాటలు మాట్లాడటంలో, మోసం చేయడంలో దిట్టలని, చేతకాని, చావలేని వాళ్ళు, దళిత బందులో పైసలు తీసుకున్న వాళ్ళు చాలా మాటలు మాట్లాడుతారని వాళ్ళ మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. కునూరు గ్రామం అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కాటం దేవేంద్రను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. త్వరలోనే గ్రామంలో పాల కేంద్రం ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాటం రాజిరెడ్డి, ధనుంజయ్ గౌడ్, చీర బోయిన శ్రీనివాస్ సర్పంచ్ వార్డ్ అభ్యర్థులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీ ఏర్పాట్లతో పంచాయితీ ఎన్నికలను సజావుగా నిర్వహిద్దాం




## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

హనుమకొండ, డిసెంబర్ 9, మేజర్ న్యూస్ సూర్య: పకడ్బందీ ఏర్పాట్ల నడుమ పంచాయితీ ఎన్నికలను సజావుగా నిర్వహించుకుందా మని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అధికారులను అదేశించారు. మొదటి విడత గ్రామ పంచాయితీ ఎన్నికల పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులతో మంగళవారం వీడియో సమావేశాన్ని నిర్వహించారు. డిసిపిలు, ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొన్న సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా తొలి విడత గ్రామ పంచాయితీ ఎన్నికలు జరిగే పోలీస్ స్టేషన్ అధికారులతో ముచ్చటిస్తూ ఎన్నికలు ముందు,ఎన్నికల రోజు, ఓట్ల లెక్కింపు సమయంలో స్టేషన్ అధికారులు తీసుకుంటున్న బందోబస్తు ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసు కున్నారు. ముఖ్యంగా ఎన్నికల రోజు, ఎన్నికలు అనంతరం నిర్వహించే బడే ఓట్ల లెక్కింపు సమ యం లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తీసుకొ వాల్సిన ముందస్తూ బందోబస్తూ ఏర్పాట్లు, అలాగే పోలింగ్ కేంద్రాల వద్ద సిబ్బంది నియామకం, బ్యాలెట్ పత్రాల పంపిణీ కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాల్సిన బందొబస్తు ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ అధికారులకు పలు సూచనలు చేసారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో ప్రతి పోలీస్ అధికారి సమన్వయంతో పనిచే యాల్సి ఉంటుందని తెలిపారు. ప్రధానంగా ఎన్నికల సమయంలో పోలీస్ అధికారులు గ్రామాల్లో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ, పోలీస్ కేంద్రాలు, ఇతర ప్రాంతాల్లో గుంపులుగా లేకుండా జాగ్రత్త పడాలని, పోలింగ్ కేంద్రాలోకి ఓటర్లు వచ్చి వేళ్ళే మార్గాలు కేవలం ఒక్కటే మార్గం ఉండేలా చూసుకోవాలని, ఏదైన సమస్య తలెత్తిన ప్పుడు సంబంధిత అధికారులను సమచారం ఇవ్వడంతో అదనపు పోలీసులను రప్పించుకోవాలని. పోలింగ్ సమ యంలో ముగిసిన వెంటనే పోలింగ్ కేంద్రంలోని ఎవరిని అనుమ తించకుండా, అప్పటి వరకు ఉన్న ఓటర్లను మాత్రమే ఓటేంసేందుకు అనుమతించాలని తెలిపారు. పోలింగ్ పరసరాల్లో ప్రచారం జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా ఓట్ల లెక్కింపు సమయంలో పోలీసులు మరింత అప్రమత్తం ఉండాలని, ఓట్ల లెక్కింపు పూర్తయి సర్పంచ్, ఉపసర్పంచ్ వార్డు సభ్యులు ఎన్నిక అయ్యే వరకు పోలీస్ బందోబస్తు నిర్వహించాల్సి ఉంటుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. సమావేశంలో డిసిపిలు అంకిత్ కుమార్, కవిత, రాజమహేంద్ర నాయక్తో పాటు అదనపు డిసిపిలు, ఏసిపిలు పాల్గోన్నారు.

# నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణ

## జిల్లా ఎస్పీ శబరీష్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్9, మేజర్ న్యూస్(సూర్య): జిల్లాలో జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికలను శాంతియు తంగా, నిష్పక్షపా తంగా నిర్వహించేందుకు మహబూ బాబాద్ జిల్లా పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు మహబూ బాబాద్ జిల్లా ఎస్పీ శబరీష్ అన్నారు. జిల్లా పరిధి పోలీస్ అధికారులు, సిబ్బంది తొ జిల్లా ఎస్పీ శబరీష్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేసారు. పోలింగ్ స్టేషన్ల వద్ద శాంతిభద్రతలు దృఢంగా ఉండేలా సిబ్బంది క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు.ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద ఉదయం నుంచే పోలీసులు తమ స్థానాల్లో చేరి, ఓటర్లు ప్రశాంతంగా ఓటు వేయడానికి అన్ని రకాల సౌకర్యాలు మరియు భద్రతా చర్యలను ఎంచుకుంటారు. పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల వరకు ప్రచారం, పార్టీ చిహ్నాలు, గుంపుల గుమికూడింపులు పూర్తిగా నిషేధిం అన్నారు. అవసరం లేకుండా తిరిగే వ్యక్తులను పర్యవేక్షిస్తూ, అనుమానాస్పద చర్యలు కనబడితే వెంటనే స్పందించాలని అన్నారు.సెన్సిటివ్ మరియు హై సెన్సిటివ్ పోలింగ్ స్టేషన్లలో అదనపు పికెటింగ్, వీడియో రికార్డింగ్, స్ట్రైకింగ్ ఫోర్సులు ఏర్పాటు చేయబడ్డాయి. పోలింగ్ స్టేషన్లో ప్రచార సామగ్రి, మొబైల్ ఫోన్లు, పార్టీ చిహ్నాలు తీసుకురావడం అనుమతించబడదని తెలిపారు. మహిళలు, వృద్ధులు, దివ్యాంగులకోసం ప్రత్యేక క్యూలైన్లు అమల్లో ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు.పోలింగ్ పూర్తి అయిన తర్వాత బ్యాలెట్ బాక్సును కఠిన భద్రతా చర్యల మధ్య రిసీవింగ్ సెంటర్లకు తరలిస్తారు. రూట్ మొత్తం పోలీసుల పర్యవేక్షణలో ఉండి, ఎటువంటి అప్రతీక్షిత ఘటనలు జరగకుండా నిరంతర నిఘా కొనసాగుతుందన్నారు బ్యాలెట్ బాక్స్ రవాణాలో ఉండే ఏ టీమ్కైనా తమ స్థానాన్ని విడిచి వెళ్లే అవకాశం లేదన్నారు.పోలీస్ కమ్యూనికేషన్ సిస్టమ్స్, వైర్లెస్, వీ హెచ్,ఎఫ్ సెట్లు పూర్తిగా పని చేయాలన్నారు. మొబైల్ పార్టీలు, పికెట్స్, చెక్ పోస్టులు, బాండోబస్తు టీమ్స్ అన్ని సమయాల్లో అలర్ట్లో ఉండాలని పేర్కొన్నారు. ఓటర్ల రాకపోకలు, రోడ్ల పరిస్థితి, ట్రాఫిక్ కంట్రోల్ అన్నీ సక్రమంగా సాగేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా ఉద్రిక్తత, గుంపుల గుమికూడింపు, బెదిరింపులు, ఓటర్లపై ఒత్తిడి వంటి పరిస్థితులు ఏర్పడితే వెంటనే చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. శాంతిభద్రతలను భంగం కలిగించే ఏ వ్యక్తికైనా అవకాశం ఇవ్వొద్దన్నారు.ఎన్నికల కోడ్ దృశ్య ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం నిషేధం అని అన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎలాంటి అవాంఛనియా జరుగకుండా ప్రశాంతమైన వాతావరణం లో జరిగేందుకు ఎన్నికల బందోబస్తులో ( 05) డిఎస్పీలు, (16)ఇన్స్పెక్టర్లు, (60) ఎస్.ఐలు మొత్తం 1000 మంది పోలీస్ సిబ్బంది మొదటి విడుత ఎన్నికలలో విధిలు నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.మొత్తం జిల్లాలోని పౌరులు ఎన్నికలను ప్రజాస్వామ్య పండుగగా భావించి ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలనీ, పోలీసుల సూచనలను పాటించి సహకరించాలని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ప్రజలను కోరారు.

# అంబరాన్నంటిన పంబాఆరట్ మహోత్సవం



నర్సంపేట డిసెంబర్9 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మ శాస్తా అయ్యప్ప స్వామి దేవాలయంలోని మణికంఠుడు ,శ్రీ ధర్మశాస్త అయ్యప్పకు చేసిన పంభాఆరట్,జలక్రీడ వేడుకలు అంబరాన్నంటాయి. కేరళ రాష్ట్రంలోని శబరిమలైలో నిర్వహించే విధంగా అయ్యప్ప స్వామికి జలక్రీడలను ఆడించారు.అనంతరం అష్టాభిషేకాలు కన్నుల పండుగగా జరిగాయి. అష్టాభిషేకాలైనా నీరు,తేనె,నెయ్యి, పంచదార, పంచామృతం, జీడిపప్పు ,బాదం, పిస్తా, పాలు, పెరుగు ,విభూది,కుంకుమ,పసుపు చందనం లతోపాటు 24 రకాల అభిషేకాలను వేద పండితులు తాంత్రికవేత్త, శబరిమలై దేవాలయ మేల్ శాంతి శ్రీమాన్ బ్రహ్మశ్రీ శంకరన్ నంబూద్రి, హైదరాబాద్ శ్రీ మహాశాస్తా సేవా ట్రస్టు వ్యవస్థాపకులు డాక్టర్ రాజు గౌడ్,రామకృష్ణ శర్మ,నర్సంపేట దేవాలయ ప్రధాన అర్చకులు దేవేశ్ మిశ్రా మంత్రోచ్చారణలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు.నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో సిల్వర్ జూబ్లీ 25 వ మండల పూజల మహోత్సవాలలో భాగంగా మంగళవారం మాధన్నపేట సరస్సులో నిర్వహించిన పంభాఆరాట్ మహోత్సవాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే,మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది సుదర్శన్ రెడ్డి స్వప్న దంపతులు దాతలుగా అంగరంగ వైభవంగా జరిపించారు.శ్రీధర్మ శాస్తా అయ్యప్ప సేవా చారిటబుల్ ట్రస్టు చైర్మన్ సింగరకొండ మాధవ శంకర్ గుప్తా అధ్వర్యంలో ట్రస్ట్ ఈ అధ్యక్షుడు సైపా సురేష్, ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి,కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తాల అధ్యక్షతన కమిటీ సభ్యుల నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాష్ట్ర మాజీ సివిల్ సప్లై చైర్మన్,బిఅర్ఎస్ రాష్ట్ర నాయకులు, నరంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి,కుమారుడు నిధర్శన్ రెడ్డి,కూతురు,ఆ పార్టీ నాయకులతో కలిసి దేవాలయంలో అర్చకులు దేవేశ్ మిశ్రా ప్రత్యేక పూజలు చేయించి ఆశీర్వదించారు.అనంతరం గర్భగుడిలోని అయ్యప్ప స్వామి మూలవిరాట్ విగ్రహాన్ని పంబ ఆరాట్ దాత బిఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి దంపతులు పల్లకిలో మోస్తూ అలంకరించిన స్వామివారి ప్రత్యేక రథంలో ప్రతిష్టించారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అయ్యప్పస్వామి రథాన్ని ఊరేగింపుగా నడుపుతూ ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప మాలదారులు,భక్తుల నుత్యాలు,మహిళల కోలాటాలు, డీజే చప్పుళ్ళు ఎంతగానో ఆనందింపజేశాయి.కేరళ సాంప్రదాయ డప్పు వాయిద్యాలు,మహిషి రాక్షసితో పాటు వివిధ వేషధారణతో చేసిన నృత్యాలు

**మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో**
**వైభవంగా పంబా ఆరట్, జలక్రీడలు,మహా అన్నదానం**

**మహా అన్నదాన దాతగా మాజీ ఎమ్మెల్యే**
**పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి దంపతులు**

**వేలాదిగా హాజరైన భక్తులు**

**కేరళ సాంప్రదాయ పద్ధతిలో, అయ్యప్ప సేవా చారిటబుల్ ట్రస్ట్**
**ఆధ్వర్యంలో పంబ ఆరట్ మహోత్సవం**

**మంగళ నీరాజనాలతో అయ్యప్పస్వామికి మహిళల స్వాగతాలు**
**మాదన్నపేట సరస్సులో జలక్రీడలు**



,సన్నివేశాలు పలువురిని ఆకట్టుకున్నాయి.మాదన్నపేట చెరువులో నిర్వహించిన పంబాఆరాట్ ఉత్సవం వేడుక కన్నుల పండుగగా కొనసాగింది.కాగా దేవాలయం నుండి పట్టణ పురవీదుల నుండి మాదన్నపేట చెరువు వరకు సాగిన ఊరేగింపులో ప్రజలు, మహిళలు మంగళహారతులతో నీరాజనాలతో స్వామివారికి స్వాగతం పలికారు. ఊరేగింపు జరుగుతున్న తరుణంలో గరుడపక్షి అయ్యప్ప స్వామి రూపంలో దర్శనం ఇవ్వడంతో భక్తులు అయ్యప్ప నామస్మరణతో తిలకించారు.ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ నల్గొండ వరంగల్ ఉమ్మడి జిల్లాల నుండి సుమారు పది వేల మంది భక్తులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ అయ్యప్ప దీక్షా సన్మార్గంలో నడిపిస్తోందని, దీక్ష నియమ నియమాలు ఉన్నతమైనవని అన్నారు.నియోజకవర్గ ప్రజలు అభివృద్ధే ముఖ్యమని, గ్రామీణ ఆర్థిక వ్యవ వాస్థ అభవృద్ధి చెందేలా ప్రాజెక్టుల నిర్మాణం కేసీఆర్ ప్రభుత్వంలో పూర్తయ్యాయని పాకాల, రంగాయాచెరువు ప్రాజెక్టులతో నర్సంపేట ప్రాంతం అభవృద్ధి చెందుతున్నదని ఆయన పేర్కొన్నారు.తన అయంలో ఈ ప్రాజెక్టు ద్వారా తీసుకచ్చిన గోదావరి జలాలతో అయ్యప్ప స్వామి జల క్రీడలు పంబ ఆరాట్ జరగడం ఆనందదాయకమని తెలిపారు. ఈ నేపథ్యంలో మాదన్నపేట చెరువు ఆధ్యాత్మిక ప్రాంతంగా మారిందని చెరువుకట్టపైన శ్రీ రామలిగేశ్వరస్వామి దేవాలయంలో పూజలు జరుగుతున్నాయని పెద్ది తెలిపారు. తెలంగాణ రాష్ట్ర, నర్సంపేట నియోజకవర్గం ప్రజలు అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ అయ్యప్ప స్వామికి



పాంబారట్టు వేడుకలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.ఎలాంటి ఆటంకాలు లేకుండా 23 వ సారి పంబారాట్టు దాత,మహా అన్నదాన దాతగా అవకాశం వచ్చిందని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు.గతంలో నేను మొదటిసారి పంబఆటాట్ మహోత్సవంలో పాల్గొన్న క్రమంలో అయ్యప్పస్వామికి గోదావరి జలాలతో. అభిషేకాలు నిర్వహిస్తానని మాట ఇచ్చిన ప్రకారంగానే గత నాలుగు సంవత్సరాలుగా గోదారి జలాలతో అయ్యప్ప స్వామికి జల క్రీడల కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని బిఆర్ఎస్ నేత నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వివరించారు.25వ పంబఆరాట్ సిల్వర్ జూబ్లీ మహోత్సవాన్ని నా చేతులమీదుగా జరుగడం అదృష్టమని పేర్కొంటూ నా జీవితం ఉన్నంతవరకు అయ్యప్పస్వామి పంబ అరాట్టు మహోత్సవాన్ని నిర్వహిస్తానని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హామీ ఇచ్చారు.నర్సంపేట అయ్యప్ప దేవాలయ పంభారాట్ మహోత్సవం తెలంగాణ రాష్ట్రంలో తలమానికంగా మారిందని ఈ సందర్భంగా తెలియజేశారు. శబరిమలై అయ్యప్ప దేవాలయం మేల్ శాంతి బ్రహ్మశ్రీ శంకరన్ నంబూద్రి నిర్వహించిన తాంత్రిక పూజలు దేవాలయ సిల్వర్ జూబ్లీ మహోత్సవ పంబాఆరాట్ట్ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహోత్సవంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఏసిపి రవీందర్ రెడ్డి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో వరంగల్ జిల్లా మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్,నర్సంపేట మున్సిపల్ మాజీ చైర్మన్,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగేల్లి వెంకట నారాయణ గౌడ్, నాయకులు నాగిశెట్టి పద్మ ప్రసాద్,దేవోజు తిరుమల సదానందం, గందె రజిత చంద్రమౌళి,మండల శ్రీనివాస్,సుంకరి సంతోష్ రెడ్డి,సీఐలు సాయి రమణ,శ్రీనివాస్ ఎస్సైలు అరుణ్ రాజు,రవి కుమార్, రఘుపతి, రణధీర్, ఆలయ ట్రస్ట్ ఉపాధ్యక్షులు ఇరుకు కోటేశ్వరరావు,పబ్బా రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు,శ్రీరాముల శంకరయ్య,చకిలం కృష్ణమూర్తి,తక్కలపల్లి యుగంధర్ రావు,బండారుపల్లి చెంచారావు,పాలకుర్తి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీలు బొద్దుల దివాకర్,వజినపెల్లి శ్రీనివాస్,సహాయ కోశాధికారి అనంతుల రామనారాయణ,ముఖ్య సలహాదారులు దేవునూరి అంజయ్య, మాదారపు చంద్రశేఖర్, వంగేటి గోవర్ధన్, శ్రీరాం ఈశ్వరయ్య,దోమకుంట్ల నందయ్య, దుబ్బా రమేష్,బాల్నే సర్వేశం,చింతల నిరంజన్,బాబురావు,భూపతి లక్ష్మినారాయణలు,ఆకుల ప్రభాకర్,దొడ్డ వేణు,మల్యాల రాజు,ప్రవీణ్ ,సింగిరికొండ వేణుగోపాల్,రావుల సతీష్,పిన్నం రామనాథం,ఇరుకుల వీరలింగం,శ్రీరాముల కార్తీక్,భీరం నాగిరెడ్డి,గురుస్వాములు సంజీవరావు, బొట్ల నాగరాజు,యాదగిరి,అనిల్ మహేంద్ర,రాయసాబ్,అంకూస్ గౌడ్, పుల్లూరి కపిల్ స్వామి గౌడ్,ఆలయ సిబ్బంది దేశి రాము,పోలీస్ శాఖ అధికారులలతో పాటు ప్రజా ప్రతినిధులు,భక్తులు తదతరులు పాల్గొన్నారు.




## కలెక్టరేట్ లో తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 9, మేజర్ న్యూస్ సూర్య: జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం ఆవరణంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆవిష్కరించారుకార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, బెన్ షాలోమ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, సీఈఓ జడ్పీ మాధురి షా,వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



## అలర్ట్ గా ఉండాలి

**విస్తృత తనిఖీ లు చేపట్టండి :ఎన్నికల అబ్సర్వర్ రవి కిరణ్**

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, డిసెంబర్ 9 ,మేజర్ న్యూస్: ఎన్నికలను పారదర్శకం గా నిష్పాక్షికంగా నిర్వహించడంలో ఎఫ్ ఎస్ టి ,ఎస్ ఎస్ టి బృందాల పాత్ర కీలకంగా ఉంటుందని జనరల్ అబ్జర్వర్ రవి కిరణ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు ఎన్నికల ప్రవర్తన నియమావలి అమలు పైన తహసీల్దార్ లతో మంగళ వారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఎన్నికల అబ్జర్వర్, జిల్లా కలెక్టర్ సమీక్షించారుఈ సందర్భంగా ఎన్నికల అబ్జర్వర్ మాట్లాడుతూ పోలింగ్ సమయంలో నగదు, మద్యం తదితర వాటిని చూపెట్టి ఓటర్లను ప్రలోబాలకు గురి చేయకుండా పోలింగ్ అయిపోయే వరకు అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాల న్నారు ఎన్నికల ప్రవర్తన నియమావళి సజావుగా అమలు కావాలంటే ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలు క్షేత్ర స్థాయి లో విస్తృత తనిఖీలు చేపట్టాలన్నారు ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కాకుండా చూడాలని,లా అండ్ ఆర్డర్ సమస్య లు ఎక్కడ రావద్దని తెలిపారు. నిఘా



పెట్టాలన్నారుతనిఖీలు ముమ్మరం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు ప్రచార సమయం అయిపోగానే ఎక్కడ మీటింగ్ లు జరగకుండా చూడాలన్నారు. ఎం సి సి ఆంక్షల మీద గ్రామ పంచాయతీ లలో టామ్ టామ్ వేపించాలన్నారు .ఉప సర్పంచ్ ఎన్నిక అయిపోయంత వరకు రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనలను పక్కాగా పాటించాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమణ సంబంధిత ఫిర్యాదులు, బెదిరింపులు, మద్యం పంపిణీ సంఘ విద్రోహ చర్యలు, పరిమితిని మించి ధనాన్ని వ్యయం చేయ డం తదితర అంశాలను ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిషితం గా పరిశీలించాలన్నారు ఎక్కడైనా ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమిస్తున్నట్లు సమాచారం అందగానే వెంటనే తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు . సమావేశంలో ఏసీపీ పండరి చేతన్, నోడల్ ఆఫీసర్ విక్రమ్, తహసీల్దార్ లు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# మొదటి విడత మూడు మండలాల్లో ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా జిల్లాలో ఎన్నికల ఏర్పాట్లను తెలిపిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ, డిసెంబర్ 9 ,మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలోని మొదటి విడతలో భాగంగా మూడు మండలాల్లో ఈ నెల 11న జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు హనుమకొండ జిల్లా ఎన్నికలఅధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదుని రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, జిల్లా ఎన్నికల పరిశీలకులు, ఇతర అధికారులతో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని ఎన్ఐసీ హాలు నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్, జిల్లా ఎన్నికల పరిశీలకులు శివ కుమార్ నాయుడు, సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, ఇతర అధికారులు వీడియో కాన్ఫరెన్స్ కు హాజరైనారు.రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని హనుమకొండ జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల





ఏర్పాట్లపై వివరాలు అడుగగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ ఎన్నికల ఏర్పాట్లను గురించి వివరించారు. హనుమకొండ జిల్లాలో మొదటి విడతలో ఉన్న మూడు మండలాల్లోని 64 గ్రామపంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయని, ఎన్నికల సిబ్బందికి మూడో ర్యాండమైజేషన్ కూడా పూర్తి చేసినట్లు తెలిపారు. ఓటరు స్లిప్పుల పంపిణీ పూర్తయిందని, అన్ని పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు. బుధవారం పోలింగ్ సామగ్రి పంపిణీ కోసం భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల్లో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లా ఎన్నికల పరిశీలకులు శివకుమార్ నాయుడు మాట్లాడుతూ పోలింగ్ సరళిని పరిశీలించేందుకు మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ కార్యక్రమం పూర్తయిందని, వారిని సమన్వయం చేసేందుకు వాట్సప్ గ్రూపును కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు పూర్తయ్యాయని, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు వివరించారు. హనుమకొండ కలెక్టరేట్ నుండి జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, ఎన్నికల వ్యయ పరిశీలకులు దేవేందర్, డీఆర్డీవో మేన శ్రీను, జడ్పీ సీఈవో రవి, ఎంసీసీ నోడల్ అధికారి ఆత్మారామ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సజావుగా గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 9,మేజర్ న్యూస్ (సూర్య): రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు 2025 - మొదటి విడత పోలింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు.మంగళవారం హైదరాబాద్ నుండి మొదటి దశ ఎన్నికలు నిర్వహణపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఎస్పి, సాధారణ, వ్యయ పరిశీలకులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా, మొదటి విడత పోలింగ్ ఈ నెల 11న నిర్వహించడా నికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు.రాష్ట్రంలో మొదటి విడతలో 3,834 గ్రామ పంచాయతీల్లో సర్పంచులకు, 27,628 వార్డులకు ఎన్నికలు జరగనున్నట్లు తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా 37562 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు, 56,19,430 మంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియో గించుకొనున్నట్లు అన్నారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి 12,960 మంది,వార్డులకు 65,455 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు ఎన్నికల కమిషనర్ తెలిపారు.ఓటరు స్లిప్పు కేవలం సమాచారం కోసమే, దీనిని గుర్తింపు పత్రంగా పరిగణించరని, ఓటు వేయడానికి ఓటరు జాబితాలో





పేరు ఉండటం తప్పనిసరి అన్నారు. ఓటర్లు తమ గుర్తింపు కోసం ఎపిక్ కార్డు (ఓటరు ఐడి) లేదా రాష్ట్ర ఎన్నికల సంఘం అనుమతించిన ఈ క్రింది 18 ప్రత్యామ్నాయ పత్రాలలో ఏదో ఒక దానిని చూపించవచ్చని స్పష్టం చేశారు. ఆధార్ కార్డు, పాస్పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, బ్యాంక్/పోస్ట్ ఆఫీస్ పాస్బుక్ (ఫోటోతో), రేషన్ కార్డు (ఫోటోతో), పట్టాదారు పాస్బుక్, ఉపాధి హామీ జాబ్ కార్డు, దివ్యాంగుల ధృవీకరణ పత్రం (ఫోటోతో), పెన్షన్ పత్రాలు, మొదలగునవి చూపించి, ఓటు వేయవచ్చని అన్నారు. పోలింగ్ ప్రారంభానికి ఒక గంట ముందు ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించబడుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రం లోపలికి మొబైల్ ఫోన్లు అనుమతించబడవని, పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో ప్రచారం నిషేధించబడినట్లు తెలిపారు. పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందు నుండి మద్యం అమ్మకాలు, పంపిణీ పై నిషేధం అమలులో ఉంటుందన్నారు.పోలింగ్ ముగిసిన వెంటనే, పోలింగ్ కేంద్రాలలోనే ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవుతుందని, ఫలితాల ప్రకటన అనంతరం వెంటనే ఉప-సర్పంచ్ ఎన్నిక నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ వీడియో సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, ఎన్నికల వ్యయ పరిశీలకులు మధుకర్ బాబు కూచిపూడి, శ్రీనివాస్, డిపిఓ హరిప్రసాద్, హనుమ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# మీ సంక్షేమమే మా ధ్యేయం

### పంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

ఏటురునాగారం,డిసెంబర్ 9,మేజర్ న్యూస్ సూర్య: ప్రజల సంక్షేమమే మా ధ్యేయమని, ఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయతీ అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గుడ్ల శ్రీలత దేవేందర్ ను అధిక మెజారిటీతో గెలిపించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన భారీ ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామని, ఏటూరునాగారంకు బస్ డిపో, సెంట్రల్ లైటింగ్, ఇందిరమ్మ ఇండ్లతో పాటు ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామని, కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గుడ్ల శ్రీలత దేవేందర్ కత్తెర గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపిస్తే మరెన్నో అభివృద్ధి పనులు చేపడతామని, ఏటూరునాగారం ను ఆదర్శ గ్రామపంచాయతీగా సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు.కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొదటి విడత ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

### రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని





జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, డిసెంబర్ 9, మేజర్ న్యూస్ సూర్య: 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు- 2025 లో ఈ నెల 11వ తేదీన జరగనున్న మొదటి విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి స్థాయిలో చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఎన్నికల సంఘం కమిషన్ సభ్యులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, సాధారణ, వ్యయ పరిశీలకులు, జిల్లా పంచాయతీ అధికారులతో ఎన్నికల నిర్వహణ, పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు తీసుకోవలసిన చర్యలు, ఓట్ల లెక్కింపు, ఉప సర్పంచ్ ఎన్నిక, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఓటర్ల ప్రభావిత అంశాలను అరికట్టడంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి విడతలో రాష్ట్రంలోని 3 వేల 834 గ్రామపంచాయతీ సర్పంచ్, 27 వేల 628 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, ఇందు కొరకు 37 వేల 562 పోలింగ్ కేంద్రాలలో 56 లక్షల 19 వేల 430 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని తెలిపారు. సర్పంచ్ స్థానానికి 12 వేల 960 మంది, వార్డు సభ్యుల స్థానానికి 65 వేల 455 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారని తెలిపారు. పంచాయతీ ఎన్నికలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. పోలింగ్, కౌంటింగ్ సమయాలలో జాగ్రత్తలు వహించాలని, ఎన్నికల ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ.. జిల్లాలో మొదటి విడత ఎన్నికలు నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. సూక్ష్మ పరిశీలకులకు శిక్షణ అందించడం జరుగుతుందని, ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తి చేయడం జరిగిందని, పోలింగ్ కేంద్రాలలో సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక కల్పించడం జరిగిందని తెలిపారు. ఆయా మండల కేంద్రాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రంలో కౌంటర్లు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు, పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.ఎన్నికల సాధారణ పరిశీలకులు రవి కిరణ్ మాట్లాడుతూమొదటి విడత ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.మంగళవారం క్షేత్ర స్థాయి లో పోలింగ్ కేంద్రాలలో చేసిన ఏర్పాట్లను కూడా పరిశీలించామన్నారు వీసీ లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు

# ఆదరించండి... అభివృద్ధి చేస్తా



**ఆశీర్వదించండి ....ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా**

**ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ రెబల్ సర్పంచ్ అభ్యర్థి కారుపోతుల సాయిదుర్గ - అనిల్**



**దంతాలపల్లి,డిసెంబర్ 9 మేజర్ న్యూస్ (సూర్య):** గత కొన్ని సంవత్సరాలుగా సేవ చేయాలనే దృడ సంకల్పంతో పాటు గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్నారు.గ్రామ ప్రజలకు పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలనే తమ ప్రధాన లక్ష్యంతో ప్రజల సమస్యలను తీర్చేటందుకు ప్రత్యక్షంగా ఎన్నికల్లో పాల్గొంటున్నారు .మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం కుమ్మరికుంట్ల గ్రామానికి చెందిన కారుపోతుల సాయిదుర్గ - అనిల్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజల మధ్యన ఉంటూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రెబల్ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచారు.సొంత ఊరును అభివృద్ధి చేయాలని ,వివిధ రకాల అభివృద్ధి పనులు చేస్తూ,ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయడానికి సిద్ధమయ్యారు.మార్పును కోరుకుంటున్న ప్రజలు యువత వారు మాట్లాడే తీరు గతంలో వారు చేసిన సేవలు,వారి ముందు చూపు ప్రణాళికలు నిజాయితీగా అనిపిస్తున్నాయని అంటున్నారు. సాయిదుర్గ - అనిల్ కి నీరాజనం పలుకుతున్నారు.

## రాబోవు రోజుల్లో చేస్తానని హామీ ఇచ్చిన పనులు

గ్రామంలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం,ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి,పల్లె దవాఖాన నూతన భవన నిర్మాణం కోసం,అంగన్ వాడి భవన నిర్మాణ కోసం, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పెన్షన్లు అందే విధంగా, ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్లు,ప్రతి కుటుంబం శుద్దిత మంచి నీరు అందేలా కృషి చేస్తామని, వీధి దీపాల ఏర్పాటు ,గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయడంతో పాటు అభివృద్ధి పనులను చేసి మార్పును చూపిస్తామని ముందుకు వస్తున్నారు. గ్రామంలో మార్పు అభివృద్ధిని ఆశిస్తున్న ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్నారు.పారదర్శక పాలన ప్రణాళిక బద్ధమైన అభివృద్ధి అనే ప్రధాన నినాదాలతో ముందుకెళ్తున్నారు.

## వినూత్న ప్రచారంతో దూసుకుపోతున్న తీరు

కారుపోతుల సాయిదుర్గ - అనిల్ తన ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ వినూత్నంగా ప్రచారం చేస్తూ దూసుకుపోతున్నారు. పద్మశాలీల వద్దకు వెళ్లి మగ్గం నేస్తూ, కుట్టుమిషన్ కేంద్రాల వద్ద మిషన్ కుట్టుతూ, గృహిణుల వద్ద వారు చేస్తున్న పనుల్లో అసరవుతూ, తాము గ్రామానికి చేసిన సేవలను,రాబోవు రోజుల్లో గ్రామాన్ని ఏ విధంగా అభివృద్ధి చేస్తారో వివరిస్తూ వినూత్న రీతిలో ప్రచారం చేస్తూ దూసుకెళ్తున్నారు.









## గతంలో గ్రామానికి చేసిన సేవలు

2019 సంవత్సరంలో ప్రైమరీ స్కూల్లో త్రాగునీటి కోసం విద్యుత్ మోటర్ ఇపించారు .గ్రామంలో చనిపోయిన నిరుపేద కుటుంబాలకు 50 కేజీల చొప్పున బియ్యం అందించారు. మృతుల కుటుంబాలను పరామర్శించి ప్రతి కుటుంబానికి రూపాయలు వెయ్యి నుండి సుమారు రు.2వేలు అందించారు.కోతుల బోను తయారీకి రు .10 వేలు ఆర్థిక సాయం అందజేశారు.2022 సంవత్సరం నుండి ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని చేపడుతున్నారు.ప్రతి యేటా వినాయక చవితికి అన్నదాన కార్యక్రమా లు చేపడుతున్నారు. అనారోగ్యంతో బాధ పడి ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఇప్పించారు. విద్యార్థులు యువకులకు చదువు కోసం గ్రంథాలయాల నిర్మాణాన్ని చేపట్టాలనే ఉద్దేశంతో నూతన భవనం కోసం భూమిని విరాళంగా ఇచ్చారు. దంతాలపల్లి - సూర్యాపేట ఆర్అండ్బి రోడ్డు బస్టాండ్ వద్ద భారీ వర్షానికి గుంత లమ యం కావడంతో సొంత ఖర్చులతో కంకర తెప్పిచ్చి రోడ్డు గుంతలు పూడిపించారు. గ్రామంలో ప్రధాన సమస్య కోతుల బెడద ప్రజలు,రైతులు కోతుల ద్వారా నానా ఇబ్బందులు పడుతున్నారు అనే ఉద్దేశంతో శాశ్వత పరిష్కారం కోసం బోను తయారు చేయాలనే సంకల్పంతో బారీ విరాళం అందించి బోను తయారు చేయించడానికి ముందుకు రావడాన్ని గ్రామస్తులు అభినందిస్తున్నారు.శ్రీ విఘ్నేశ్వర మహిళా అసోసియేషన్ ద్వారా మహిళల చిరకాల వాంఛ బతుకమ్మ ఘాట్ బతుకమ్మ తల్లి విగ్రహ ఏర్పాటు చేసి,కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో వృద్ధులకు,యువతకు అందుబాటులో ఉంటూ వారికి ఏ సమస్య వచ్చిన పరిష్కరించేందుకు ఆ దంపతులు కృషి చేస్తున్నారు.గ్రామంలో ఎవరికి ఏదైనా సమస్య వస్తే తనకు సమాచారం అందించిన వెంటనే స్పందించి సమస్య పరిష్కారం కొరకు పాటుపడుతున్నారు.





## ఆశీర్వదించండి ..... ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం

కారుపోతుల సాయిదుర్గ - అనిల్ దంపతులు మాట్లాడుతూ గ్రామానికి సేవ చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో అధికార కాంగ్రెస్ పార్టీ రెబల్ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో దిగుతున్నామని,గ్రామంలో ఇప్పటికే ప్రభుత్వ పరంగా అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేశామని,రాబోవు రోజుల్లో అంతర్గత సీసీ రోడ్లు,ఇండ్లు లేని వారికి ఇండ్లు, వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి అర్హులైన ఇంటికి తీసుకువచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామని,ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసి గ్రామాభివృద్ధికి పాటుపడతామని,ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా



లింగాలఘణపురం డిసెంబర్ 9 మేజర్ న్యూస్ (సూర్య) : వృత్తి అకౌంట్ ఆఫీసర్ గావిద్యుత్ శాఖలో పని చేసి పదవి విరమణ పొందరు. ప్రస్తుతం విద్యుత్ సంఘాల జెఎసి అద్యక్షుణిగా పని చేసి ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లాకు సలహాదారునిగా కొనసాగుతున్నారు. 2018వ సంవత్సరం నుండి 2019 వరకు ఒక సంవత్సర కాలం పాటు జీడికల రామచంద్ర స్వామి దేవాలయ చైర్మెన్ గా పని చేశారు. వారి హయాంలో సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మండపం నిర్మించడం జరిగింది. సురేందర్ రెడ్డి గారి స్వంత ఊరు అయిన రామచంద్రగూడెం గ్రామంలో దాతల సహాయంతో శ్రీ అభయాంజనే స్వామి దేవాలయం నిర్మించి స్వామి వారి విగ్రహా ప్రతిష్ట చేయడం జరిగింది.


**హామీలు : స్థానిక ఎమ్మెల్యే గారి సహకారంతో**

**మహిళా సంఘం భవనాన్ని నిర్మిస్తా**

స్వంత నిధులతో గ్రామ దేవత అయిన దుర్గా మాత ఆలయం నిర్మించి

## ఉంగరం గుర్తుకు ఓటేసి గెలిపించండి

## గోగుల సురేందర్ రెడ్డి







గణంగా ఉత్సవం జరిపిస్తా. గ్రామంలో సోలార్ విద్యుత్ లైట్ల ఏర్పాటుకై కృషి చేస్తా గ్రామంలో స్వచ్ఛత కార్యక్రంలో పారిశుద్ధ్యం సిసి రోడ్డు లేని చోట నూతన సిసి రోడ్ల నిర్మాణం. గ్రామంలో స్వచ్ఛమైన మంచి నీరు అందించడానికి కృషి. గౌరవ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారి ఆదేశాల మేరకు రామచంద్ర గూడెం ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామం అభివృద్ధి కొరకు కృషి చేస్తా. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు నిరుపేద ప్రజలకు చెరవేస్తా. నిత్యం గ్రామంలో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారనికై కృషి చేస్తానని హామీ ఇస్తున్న. కాంగ్రెస్ పార్టీ నిరుపేదల సంక్షేమం కోర్ ఏకైక పార్టీ ప్రజల మద్దతుతో ఎన్నికల్లో గెలిచి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతాను అని తెలియజేశారు. ఉంగరం గుర్తుకు మి యొక్క అమూల్యమైన ఓటు వేసి సురేందర్ రెడ్డి గారిని గెలిపించగలరు.



# పోలింగ్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

### ఎన్నికల నిబంధనల అమలులో జాగ్రత్తలు వహించాలి

వెంకటాపురం నూగూరు, డిసెంబర్ 9, సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధి గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రిసైడింగ్ అధికారులకు మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఎన్నికల నిర్వహణలో అనుసరించాల్సిన నియమ నిబంధనలు, పోలింగ్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బూత్ ఏర్పాటు విధానం, ఈవీఎంల వినియోగం, ఓటర్ల క్యూలైన్ నిర్వహణ వంటి అంశాలపై విపులంగా శిక్షణ ఇచ్చారు. మండలంలోని 18 గ్రామపంచాయతీలలో ఈ నెల 17వ తేదీన ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో మొత్తం 166 పోలింగ్ కేంద్రాలకు ప్రిసైడింగ్ అధికారులను నియమించినట్లు అధికారులు తెలిపారు. అదనంగా 34 మందిని రిజర్వ్ సిద్ధం చేశారు . పోలింగ్ బూత్లలో విధులు నిర్వహించే





అధికారులు ఈ నెల 15, 16 తేదీల్లో తప్పనిసరిగా హాజరై రిపోర్ట్ చేయాలని ప్రత్యేక ఆదేశాలు జారీ చేసినట్లు తెలియజేశారు. ములుగు జిల్లాలోని వివిధ మండలాల నుండి నియమితులైన ప్రిసైడింగ్ అధికారులు ఒక్కరోజు శిక్షణ తరగతుల్లో పాల్గొని ఎన్నికల నిర్వహణపై అవగాహన పొందారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు, ఎంపీడీవో రాజేంద్ర ప్రసాద్, మండల తాసిల్దార్ వేణుగోపాల్, మండల విద్యాధికారి సత్యనారాయణ తదితర అధికారులు పర్యవేక్షిస్తూ,ప పాల్గొనడం జరిగింది.



## పొద్దు తిరుగుడు పువ్వుల

# రాజకీయాలు మానుకో కడియం

- దమ్ముంటే రాజీనామా చేయి..మళ్ళీ పోటీ చేసి గెలువు
- మా తెలంగాణవాదులను ఒళ్ళు పగలకొడతావా ? 15రోజుల్లో ప్రజలే చూపిస్తారు.!
- నీ మాట అధికారులు వింటారుకానీ ప్రజలు వినరు!
- కాంగ్రెస్ వాళ్ళు కూడా నిన్ను ద్వేషిస్తున్నారు..!
- బీఆర్ఎస్ గెలుపు భయంతోనే పర్మిషన్ అడ్డుకున్నారు
- కేసీఆర్ నీళ్లివ్వకుంటే ఇవాళ లింగాలఘన్‌పూర్ ఎండిపోయేది
- పోలీసులు,రెవెన్యూ కలిసి ప్రచారానికి అడ్డుపడ్డారు ఉప ఎన్నికల్లో ఓటమి ఖాయం వెంటనే బీజేపీలోకి జంప్ ఖాయం
- మీడియా సమావేశంలో కడియంపై ఎమ్మెల్యే పల్లా ఫైర్



లింగాలఘణపురం డిసెంబర్ 9 మేజర్ న్యూస్ (సూర్య) : లింఘాలఘన్ పూర్ లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కడియం పై జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు.జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి పాయింట్స్ : డిసెంబర్ 7న సభకు అనుమతి కోసం దరఖాస్తు చేసినప్పటికీ, కావా లనే అనుమతి ఇవ్వకుండా అడ్డుకున్నారు. 8వ తేదీన కార్య క్రమం నిర్వహించేందుకు అనుమతి కోరగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయ లేమన్నారు.9 వ తేదీకి మార్చుకోవాలని చెప్పారు. తహసీల్దార్ కార్యాలయం, ఎస్ఐ, సీఐ, డీసీపీ కార్యాలయాలకు వందల సార్లు ఫోన్ చేసినప్పటికీ, పరస్పరం ఒకరి మీద ఒకరు తప్పు నెట్టుకుంటూ, చివరికి మధ్యాహ్నం ఇస్తామని వాయిదాలు వేస్తూ అనుమతి ఇవ్వలేదని మండిపడ్డారు.బీఆర్ఎస్ గెలవబోతుందనే భయంతోనే కావాలనే పర్మిషన్ నిరాకరిం చారని ఎమ్మెల్యే పల్లా ఆరోపించారు. నన్ను ప్రచారానికి రానివ్వకుండా పోలీసులు, రెవెన్యూ వ్యవస్థ కలిసి అడ్డుకున్నారు. వారికి హెచ్చరిస్తున్నా మీరు చట్టప్రకారం పోవాలి మీ వైఖరిని ఖండిస్తున్నాం.మొదటిసారి కడియంను ఈ ప్రాంత ప్రజలు ఎన్నుకున్నారు. ఎప్పుడూ కూడా ఈ ప్రాంతానికి న్యాయం చేయలేదు. మొట్టమొదటి సారిగా ఎమ్మెల్యేగా వచ్చి ఇలాంటి చిల్లర రాజకీయాలు చేయడం తగదు. మా మండల అధ్యక్షుడిని బెదిరిస్తున్నాడట ఆయన్ని ఎమ్మెల్యేగా చేసినం దుకా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.నువ్వు ఎన్టీఆర్‌ను మోసం చేసి చంద్రబాబు దగ్గరకు చేరావు. చంద్రబా బును మోసం చేసి కేసీఆర్ దగ్గరకు చేరావు. కేసీఆర్‌ను మోసం చేసి రేవంత్ దగ్గరకు చేరావు. నీలాగా ఎక్కడ అధికారం ఉంటే అక్కడ పొద్దు తిరుగుడు పువ్వులు అని అభివర్ణించారు.మా తెలంగాణ వాదులను ఒళ్ళు పగలకొడుతావా? చూద్దామా? 15రోజుల తరువాత ప్రజలు నీ ఒళ్ళు పగలకొడతారు. మా కార్య కర్తలు, నాయకులు నీలాగా తిన్నటి వాసాలు లెక్కబెట్టేవారు కారు. నీకారసై అయినా తెలంగాణ వాదులమే అని పేర్కొన్నారు.రేపు ఎమ్మెల్యేగా ఉపఎన్నికకు రావడం ఖాయం నువ్వు ఓడిపోవడం ఖాయం. బీజేపీలోకి జంప్ చేయడం ఖాయం. కాబట్టి నీలాంటి మోస కారులకు భయపడే వారు ఎవరూ లేరు. నీ ఉడుత బెదిరింపులకు, పిట్ట బెదిరింపులకు భయపడే వారు ఎవరూ లేరు.దమ్ముంటే, నిజాయితీ ఉంటే, సిగ్గుంటే..రాజీనామా చేసి ఏ పార్టీ మీద గెలిచావో ఆ పార్టీకి రాజీనామా చేసి మళ్లీ గెలువు. నిజమైన ఎమ్మెల్యే అయితే తిరిగి పోటీ చేయాలని సవాలు విసిరారు.మహిళలకు రూ.2500, వృద్ధులకు రూ.4వేలు, తుల బంగారం, రూ.15వేలు రైతు బంధు, భీమా ఇలా ఎన్నో ఉన్నాయ. అవన్నీ ఎందు కు ఇవ్వడం లేదో సమాధానం చెప్పు. సమాధానం చెప్పలేక ఒళ్ళు పగులకొడుతావా? ఈ వయసులో ఒళ్ళు పగులకొడుతావా? అని ఎద్దేవా చేశారు.నీ లాంటి కుట్రదారులందరినీ చెధించి తెలంగాణ తెచ్చుకున్నాం. ఆనా డు ఆంధ్ర వాళ్ల సంకలు నాకిన వాడివి నువ్వు. తెలంగాణ వాదులను ఒళు ళ పగులకొడతా అంటావా? తెలంగాణ ఉద్యమంలో నీలాంటి వాళ్లను అనేక మందిని చూసాం. త్వరలో ప్రజలు కారు కాల్చి వాత పెడతారు.నీ మాట డీసీపీ, ఏసీపీ, రెవెన్యూ వాళ్లు విని ఉండవచ్చు. కానీ ప్రజలు వినరు. ఒకటే చెపుతున్నాం అధికారులు పద్ధతి ప్రకారం, చట్ట ప్రకారం నడుచుకోండి. అందరికీ హక్కులు ఉన్నాయి.లింగాలఘన్‌పూర్‌కు గోదావరి జలాలు తెచ్చింది కేసీఆర్. నవాబ్ పేటకు చెరువును నింపింది కేసీఆర్. గ్రామాలన్నింటినీ అభివృద్ధి, సంక్షేమంలో పెట్టింది కేసీఆర్ నవాబ్ పేటకు నేను నీళ్లు తెచ్చానని మాట్లాడుతున్నాడు. నీకు నిజా యితీ ఉంటే నువ్వు నేను కలిసి నవాబ్ పేట గుళ్లోకి వచ్చి ప్రమాణం చేయి. కేసీఆర్ జీవో ఇచ్చి నిధులు ఇచ్చారా? లేక నువ్వు తీసుకవచ్చి నట్లయితే ముక్కు నేలకు రాస్తాం.లింగాలఘన్‌పూర్ సాగునీరు లేక అల్లాడిన గడ్డ. దాన్ని గోదావరి జలాలు తెచ్చింది కేసీఆర్ కాదా? అప్పుడు నువ్వు ఎమ్మెల్యేగా ఉన్నావా? 2004లో కాంగ్రెస్ పొన్నల లక్ష్మయ్య, 2009, 2012, 2014, 2018లో రాజయ్య ఉన్నారు. ఈ ప్రాంతంలో ఏ ఊరు ఎక్కడ ఉందో నీకు తెలీదు.నీళ్లు నువ్వు తెచ్చినవంటున్నావ్? జీవో నువ్వు తెచ్చావట? రేవంత్ తెచ్చాడట? చెప్పుకోవడానికి సిగ్గుపడాలి.దేవాదుల నీళ్లు నువ్వా తెచ్చినవి? దేవాదులు ఎప్పుడు కట్టింది?తెలంగాణ ఉద్యమ వేడికి చంద్రబాబు 2001లో అక్కడ రాయి వేసి వెళ్లిపోయాడు. తరువాత ఏది చేయలేదు. 2004-2014 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం 50వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చింది. 2014-2023 మధ్య గోదావరి జలాలు ఎత్తి పోవడానికి 15వేల కోట్లు పెట్టి 5లక్షల 50వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చింది కేసీఆర్ కాదా 3 పంపులు, 42కిమీ టన్నెల్స్ తవ్వించింది కేసీఆర్ కాదా? పెద్ద పెద్ద మోటార్లు తెచ్చింది కేసీఆర్ కాదా?నువ్వు ఎన్ కౌంటర్ కి సృష్టికర్తవు. కాబట్టి నాయకులు, కార్యకర్తలు పిట్ట బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదు. పార్టీ అండగా ఉంటుంది. నేను అండగా ఉంటాను.నీ దగ్గర ఉన్నోళ్లు అంత పెద్ద తిరుగుడు పువ్వులు. పవర్ ఎక్కడ అయితే అక్కడే ఉంటారు. నువ్వు రాజీనామా చేసిన తరువాత ఒక్కరు కూడా నీ దగ్గర కనిపించరు. నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలు కూడా నువ్వు ఓడిపోవాలని కోరుకుంటున్నారు.మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా మాట్లాడు. ఏది చేసినా కేసీఆర్ చేశాడు. వచ్చే ఎన్నికల్లో భయపెడుతున్నారట మేం ఇప్పటికే రైతు బంధు, గొర్రెలు, బీమా ఇలా అన్నీ పథకాలు మేమే ఇచ్చాం. మా హక్కుగా ప్రజలకు రావాల్సినదాన్ని ఇచ్చింది బీఆర్ఎస్. ఇది బీఆర్ఎస్ పార్టీకి ఉన్న బలం అనీ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బసవగాని శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

## ముగిసిన నామినేషన్ ఘట్టం

### - గుర్తుల కేటాయింపులు

కొడకండ్ల డిసెంబర్ 9మేజర్ న్యూస్ (సూర్య) : మండలంలో మండలంలో స్థానిక సంస్థల సర్పంచుల పోటీల్లో నామినేషన్ల ఉపసవరణ ఘటం నేటితో పూర్తి అయ్యింది 21 గ్రామ పంచాయతీలకు 61 మంది సర్పంచి పోటీ బరిలో ఉన్నారు. 190 వార్డు స్థానాలకు వార్డు 390 మంది బరిలోఉన్నారు. ఇందులో 17 వార్డు లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు వివరాల్లోకెళ్తే లక్ష్మక్కపెల్లి సర్పంచ్ కు ముగ్గురు 8వార్డు లకు,18మంది పోటిలో ఉన్నారు,రామన్న గూడెం లో సర్పంచ్ కు3ముగ్గురు, 10 వార్డులకు21 మంది పోటీలో ఉన్నారు. బోడోనికుంట సర్పంచ్ కు నలుగురు ఎనిమిది వార్డులకు 13 మంది పోటీలో ఉండగా మూడు వార్డులు ఏకగ్రీవమైనవి పెద్దబాయి తండా సర్పంచ్ కి ఇద్దరు బరిలో ఉన్నారు 8 వార్డులకు 17 మంది పోటీలో ఉండగా ఒక వార్డు ఏకగ్రీవమైంది తండా సర్పంచుకు ఇద్దరు పోటీలో ఉన్నారు పోటీలో ఉన్నారు 8 వార్డులకు 17 మంది పోటీలో ఉండగా ఒక వార్డు ఏకగ్రీవమైంది రేగుల గ్రామ సర్పంచికి ఇద్దరు బరిలో ఉండగా 8 వార్డులకు 16 మంది బరిలో నిలిచారు. రేగుల తండా సర్పంచికి ఇద్దరు బరిలో ఉన్నారు 8 వార్డులకు 16 మంది పోటీలో ఉన్నారు.రామవరం సర్పంచ్ కి నలుగురు పోటీలో ఉన్నారు 12 వార్డులకు 24 మంది పోటీలో ఉన్నారు పాకాల సర్పంచ్ కు ముగ్గురు పోటీలో ఉన్నారు 10 వార్డులకు 19 మంది పోటీలో నిలిచారు రామేశ్వరం సర్పంచ్ కి ముగ్గురు బరిలో ఉన్నారు 8 వార్డులకు 16 మంది బడిలో ఉన్నారు సర్పంచ్ కి ముగ్గురు పోటీలో ఉన్నారు 21 మంది పోటీలో ఉన్నారు సీఎం తండా సర్పంచికి ముగ్గురు పోటీలో ఉన్నారు లకు 13 మంది పోటీలో ఉండగా మూడు వార్డులు ఏకగ్రీవమైనవి గిర్ని తండా సర్పంచికి ముగ్గురు పోటీలో ఉన్నారు 8 వార్డులకు 14 మంది పోటీలో ఉండగా నాలుగు వార్డులు ఏకగ్రీవమైనవి మైదం చెరువు తండా సర్పంచికు ఇద్దరు పోటీలో ఉన్నారు. 8 వార్డులకు 13 మంది పోటీలో ఉండగా నాలుగు వార్డులు ఏకగ్రీవమైనది నీలిబండ తండా సర్పంచుకు నలుగురు పోటీలో ఉన్నారు 8 వార్డులకు 23 మంది పోటీలో ఉన్నారు ఏడున్నతుల సర్పంచికి ముగ్గురు బరిలో ఉన్నారు 12 వార్డులకు 30 మంది పోటీలో ఉన్నారు నర్సింగాపురం సర్పంచ్ కి నలుగురు పోటీలో ఉన్నారు 8 వార్డులకు 17 మంది పోటీలో ఉన్నారు రంగాపురం సర్పంచ్ కి ఇద్దరు పోటీలో ఉన్నారు 10 వార్డులకు 22 మంది పోటీలో ఉన్నారు కొడకండ్ల సర్పంచ్ కు ఐదు మంది పోటీలో ఉన్నారు 14 వార్డులకు 32 మంది పోటీలో నిలిచారు ఐక్యతండ సర్పంచ్ కి ఇద్దరు 8 వార్డులకు 16మంది పోటీలో ఉన్నారు. గుమ్ముల బండ తండా సర్పంచుకు ఇద్దరు బరిలో ఉన్నారు8వార్డు లకు13పోటీలో ఉండగా ఒక వార్డు ఏకగ్రీయమైంది . కడగుట తండా సర్పంచ్ కు ఇద్దరు పోటీలో ఉన్నారు 8 వార్డులకు 16 మంది బరిలో ఉండగా ఒక వార్డు ఏకగ్రీవమైనది. ఉపసవరణ అనంతరం అదికారులు పోటీ చేసిన సభ్యులకు అదికారులు గుర్తులు కేటాయించారు.

## మండలంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార జోరు

### - కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి

### - ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





పెద్దవంగర, డిసెంబర్ 9, (సూర్య న్యూస్): కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులనే గెలిపించాలని స్థానిక ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని చిన్నవంగర, భావోజి తండా, చిట్యాల, బొమ్మకల్, రెడ్డికుంట తండా, పోచారం గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపిస్తేనే మీ గ్రామాలలో అభివృద్ధి పనులు జరుగుతాయని సూచించారు. ప్రతి గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను అతి త్వరలో తీరుస్తామని హామీ ఇచ్చారు, ప్రజలందరూ హామీలను అమలు చేస్తున్న ప్రభుత్వ తీరును చూసి మీ ఓటు కాంగ్రెస్ అభ్యర్థులకే వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ విజయపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు నిరంజన్ రెడ్డి, నెహ్రూ నాయక్, సైదులు, హరికృష్ణ యాకన్న, సీతారాం వివిధ గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు గ్రామ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి చేస్తా ఒక్క అవకాశం ఇవ్వండి

## - ఉంగరం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించండి
## - వడిచెర్ల సర్పంచ్ అభ్యర్థి చెరుకు కార్తీక్



లింగాలఘణపురం, డిసెంబర్ 9 మేజర్ న్యూస్ (సూర్య) : ఉంగరం గుర్తుకు తమ అముల్యమైన ఓట్లు వేసి గెలిపించాలని లింగాలఘణపురం మండలం వడిచెర్ల గ్రామ సర్పంచ్ అభ్యర్థి చెరుకు కార్తీక్ అన్నారు. చివరి రోజు ప్రచారం జోరుగా సాగింది మంగళవారం ప్రచారంలో భాగంగా గ్రామంలో పలువురిని కలిసి ఓట్లు అభ్యర్థించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామం లో ఇంకా పరిష్కారం కావాల్సిన సమస్యలు ఎన్నో ఉన్నాయని, వాటిని అధికారులతో ప్రశ్నించి పరిష్కరించే దిశగా గ్రామంలోని పలు సంఘల నాయకులు సహకారం తో ముందుకు సాగుతా నని, గ్రామ అభివృద్ధి కోసం చేపట్టబోయే కార్యక్రమాలు. గ్రామ రహదారులు, పేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అండేలా చుడటం,యువతకు ఉపాధి అవకాశాలు. క్రీడా మౌలిక వసతులు, పాఠశాల, అంగన్వాడీల లభి వృద్ధి. మహిళల శ్రేయస్సు కోసం ప్రత్యేక చర్యలు తిసుకునేల కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల యూత్ ఇంచార్జ్ దయ్యాల గణేష్,కార్యకర్తలు, ముఖ్య నాయకులు గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

# మీ ఒక్క ఓటు ముత్తారం భవిష్యత్తు మార్చే శక్తి

## - ముత్తారం సర్పంచ్ అభ్యర్థి స్వర్ణలత పిలుపు



భీమదేవరపల్లి, డిసెంబర్ 09 (మేజర్ న్యూస్ సూర్య): తండా బిడ్డగా ఎదిగినా%ౌ% క్రమశిక్షణ, కష్టపడే నైపుణ్యాన్ని ఆయుధాలుగా చేసుకొని వ్యాపార రంగంలోనే కాదు, సామాజిక సేవలోనూ ఆదర్శంగా నిలుస్తున్న కొర్ర స్వర్ణలత శ్రీకాంత్ దంపతులు ఇప్పుడు ముత్తారం సర్పంచ్ పదవికి బరిలో నిలిచారు. గ్రామ అభివృద్ధి పట్ల నిజమైన నిబద్ధతతో ముందుకు వస్తున్న తమను ఆశీర్వదించి రాజకీయ జీవితానికి గ్రామ ప్రజలు అవకాశం ఇవ్వాలని స్వర్ణలత కోరారు. గ్రామ అభివృద్ధే లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. తండాను ప్రధాన రహదారితో అనుసంధానం చేయడం, చెరువు సుందరీకరణ, అంతర్గత సిసి రోడ్ల విస్తరణ, డ్రైనేజీల నిర్మాణం, అవసరమున్న కాలనీల్లో మినీ వాటర్ ట్యాంకుల ఏర్పాటు వంటి కీలక కార్యక్రమాలను చేపట్టేందుకు సంకల్పించినట్లు స్వర్ణలత తెలిపారు. ముత్తారం గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడమే ధ్యేయమని ఆమె చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అభ్యున్నతికే తన పోరాటం కొనసాగుతుందని, గ్రామ భవిష్యత్తు ఏ దిశగా సాగాలనే నిర్ణయం తీసుకునే సమయం వచ్చిందని ప్రజలను ఉద్దేశించి ఆమె పిలుపునిచ్చారు. తండా బిడ్డకు రాజకీయ జీవితాన్ని ఇచ్చి అభివృద్ధి పగ్గాలు చేపట్టే అవకాశం ఇవ్వాలని గ్రామ ప్రజలను స్వర్ణలత అభ్యర్థించారు.

# నీలిమ హాస్పిటల్ పబ్లిసిటీకి పల్లా రాజేశ్వర్ రెడ్డి తిరుగుతున్నాడు

## - బ్లాక్ కాంగ్రెస్ ఇంచార్జ్ నాగరబోయిన శ్రీరాములు



స్టేషన్ ఘనపూర్,డిసెంబర్09,మేజర్ న్యూస్(సూర్య): బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎన్నికల ప్రచారం పేరుతో తన నీలిమ హాస్పిటల్ ను పబ్లిసిటీ చేసుకోడానికి తిరుగుతున్నాడని బ్లాక్ కాంగ్రెస్ ఇంచార్జ్ నాగరబోయిన శ్రీరాములు ఆరోపించారు. మంగళవారం స్టేషన్ ఘనపూర్ మండలం మీది కొండ గ్రామంలో పత్రికా విలేకర్లతో శ్రీరాములుమాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి మీదికొండ గ్రామానికి 38 ఇందిరమ్మ ఇల్లు,70 లక్షల విలువ గల సీసీ రోడ్లు,కల్వర్టుకు 10 లక్షల నిధులు మంజూరు చేయించారని పేర్కొన్నారు.ఆయన మల్లన్న గండి కుడి కాలువ ద్వారా నాలుగు గ్రామాల్లోని అన్ని చెరువులు నింపడం జరిగిందని తద్వారా మీదికొండలోని 5 చెరువులలో జల కల ఉట్టిపడుతుందన్నారు. యాదవ కమ్యూనిటీ హాలుకు 20 లక్షలు,పద్మశాలి కమ్యూనిటీ హాలు నిర్మాణానికి 20 లక్షలు,అంగన్వాడీ భవన నిర్మాణానికి 12 లక్షల నిధులు మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యే కడియం శ్రీహరికి దక్కుతుందన్నారు.ఇందిరమ్మ ఇళ్లలో 100 రూపాయలు కమిషన్ తీసుకుంటే ముక్కు నేలకు రాస్తామని అన్నారు.అయ్యా పల్లా గారు మీ వెనుకాల ఉన్నటువంటి మాజీ ఎమ్మెల్యే రాజయ్య మా గ్రామంలో ఒకరికి 3 లక్షల ఎల్ ఓసి ఇచ్చి 33 వేల కమిషన్ తీసుకున్నా డని ఆరోపించారు.అదేకుటుంబానికి తాను 4 లక్షల ఎల్ ఓసి ఇప్పించి 100 రూపాయలు కూడా తీసుకోలేదని తెలిపారు.ఎంతో మందికి ఎల్ఓసిలు,పనులు,పదవులు ఇప్పించిన ఎమ్మెల్యే కడియం ఒక్కరూపాయి కూడా కమిషన్ తీసుకోలేదని పేర్కొన్నారు.ఆరోగ్య శ్రీ అందుబాటులో ఉంటే పల్లా నీ ఉచిత పరీక్షలు ఎవరికి అవసరం లేదని అన్నారు. గత పది సంవత్సరాలు ఎమ్మెల్యే పదవిలో ఉన్నటువంటి రాజయ్య మా గ్రామానికి 100 రూపాయల ఫండ్ తీసుకు రాలేదని దళిత బందులో కమిషన్లు దండుకుని దళితుల్ని మోసం చేశాడని అన్నారు.బీఆర్ ఎస్ హయాంలో దళితులకు మూడెకరాల భూమి,డబుల్ బెడ్ ఇల్లు ,దళితున్ని సీఎం చేస్తానని చేయకుండా దళితులను మోసం చేశారని ఆరోపించారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి నీ అనురాగ్ యూనివర్సిటీలో ఎంతమంది విద్యార్థులకు ఉచితంగా విద్యా బోధన చేస్తున్నావో తెలియజేయాలని డిమాండ్ చేశారు.నీతి నిజాయితీకి మారు పేరు మచ్చలేని నాయకుడు ఎమ్మెల్యే కడియం శ్రీహరి అని అన్నారు.ఖబడ్దార్ పల్లా ఒళ్ళు దగ్గరపెట్టుకుని మాట్లాడలని హెచ్చరించారు.ఈ సమావేశంలో మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కాసాని శ్రీకాంత్,చిలువేరు పెద్ద సమ్మయ్య, జోగు రాజేష్,గ్రామ యూత్ అధ్యక్షుడు జోగు సలీమ్,జోగు యాదగిరి, భాస్కర్, వెంకటయ్య, చంద్రు తదితరులు పాల్గొన్నారు.

# నిడిగొండ గ్రామ పంచాయతీ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి మహమ్మద్ అబ్బాస్ మియా



జనగామ టౌన్ డిసెంబర్ 09మేజర్ న్యూస్ సూర్య : జనగామ జిల్లా గ్రామ అభివృద్ధి నా కర్తవ్యం అని రఘునాథ్ పల్లి మండలం నిడిగొండ గ్రామపంచాయతీ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి అబ్బాస్ మియా అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక ప్రజలతో మాట్లాడుతూ నిడిగొండ గ్రామ సర్పంచ్ గా ఫుట్బాల్ గుర్తుకు అత్యధిక ఓట్లు వేసి గెలుపించగలరు అని కోరారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని, ప్రధానంగా సిసి రోడ్లు త్రికోటేశ్వర ఆలయం డిజిటల్ లైబ్రరీ డ్రైనేజ్ సమస్యలు ఉన్నాయని తెలిపారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ప్రతి ఒక్కరికి అండగా వృద్ధుల కోసం యువత కోసం మహిళల కోసం ప్రత్యేక కార్యచరణ చేస్తానని తెలియజేశారు.

# నన్ను గెలిపిస్తే సొంత ఖర్చుతో అయిన గ్రామపంచాయతీ అభివృద్ధి చేస్తా

## - మధిర మందపల్లి బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి పరుపాటి పద్మ రఘుపతి రెడ్డి



నర్సంపేట డిసెంబర్ 9 మేజర్ న్యూస్ (సూర్య): మధిర మందపల్లి గ్రామపంచాయతీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పరుపాటి పద్మ రఘుపతి రెడ్డి అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తునని నాకు అవకాశం ఇస్తే ఎస్సీ,ఎస్టీ కార్పొరేషన్ నిధులతో కాలనీలలో సిసి రోడ్లను నిర్మిస్తామని గ్రామ పంచాయతీ భవనం, పురుషులు, మహిళలు సమావేశాల కొరకు భవనమును,విద్యార్థులకు గ్రంథాలయము, గ్రామానికి వీధిలైట్లు డ్రైనేజీలు ఏర్పాటు చేయడంతో పాటు సన్న చిన్న కార్ రైతులకు, వితంతు, ఉద్యాప, వికలాంగుల పింఛన్లు అందించుటకు కృషి చేస్తామని తమకు ఓటు వేసి గెలిపించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని ఈ సందర్భంగా పరుపాటి పద్మ రఘుపతి రెడ్డి గ్రామ ప్రజలను కోరారు.



# పతేషాపూర్ గ్రామాభివృద్ధి నా లక్ష్యం



జనగామ టౌన్, డిసెంబర్ 9మేజర్ న్యూస్ సూర్య : జనగామ జిల్లా పతేషాపూర్ గ్రామాభివృద్ధి నా లక్ష్యం అని గ్రామపంచాయతీ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి అక్కేనపల్లి మాధవి అన్నారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా గ్రామంలో ప్రజలతో సమావేశం ఏర్పరచుకున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ గా ఉంగరం గుర్తుకు అత్యధిక ఓట్లు వేసి గెలుపించగలరు అని కోరారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని, అదర్శ గ్రామంగా జిల్లాలో మొదటిగా ఉండేట్లు చూస్తానని అన్నారు. వృద్ధుల కోసం, యువతకోసం, మహిళల కోసం ప్రత్యేక కార్యాచరణ చేస్తానని అన్నారు.

# ప్రతి వర్గాన్ని అభివృద్ధి పరిచిన పార్టీ బీఆర్ఎస్

## - శ్రీరాం సత్యనారాయణను గెలిపించి గ్రామ అభివృద్ధికి నాంది పలకండి
## - మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్



నెల్లికుదురు డిసెంబర్ 9 మేజర్ న్యూస్(సూర్య) గత పదేళ్లబిఆర్ఎస్ పాలనలో ప్రతి వర్గాన్నిఅభివృద్ధి పరిచామని,తిరిగి గ్రామాలు అభివృద్ధికావాలంటే బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని మాజీఎమ్మెల్యేశంకర్ నాయక్అన్నారు.మంగళవారం మండలంలోని ఆలేరు గ్రామంలోఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిశ్రీరామ్ సత్య నారాయణకు మద్దతుగా శంకర్ నాయక్ ప్రచారం చేసి,బ్యాట్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ వచ్చినరెండేళ్లనుండిస్థానిక ఎన్నికలు నిర్వహించక పోవడంతో గ్రామ అభివృద్ధి నిలిచి పోయిందని,ఎట్టకేలకు కోర్టు చొరవతో ఎన్నికలు నిర్వహించే పరిస్థితి వచ్చిందని అన్నారు.బిఆర్ఎస్ పాలనలో యాదవులకు గోర్లపంపిణీ, గంగపుత్రులకు చేప పిల్లల పంపిణీ,వృద్ధులకు వికలాంగులకు పెన్షన్లు పెంచడం, కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్,డబల్ బెడ్ రూమ్ ఇండ్లు రైతులకు రైతుబంధు, ఎన్నో సంక్షేమపథకాలతో ప్రతివర్గాన్ని అభివృద్ధి చేశామని అన్నారు. మొదటి నుండి శ్రీరామ్ సత్యనారాయణ గ్రామ అభివృద్ధి గురించి పాటుపడ్డారనిసర్పంచ్ అభ్యర్థిగా నిలుచున్న ఆయనకు వచ్చినక్రికెట్ బ్యాట్ గుర్తుకుఓటువేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలనిఅన్నారు. బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు వార్డు మెంబర్లకుఓట్లు వేసి అధిక మెజారిటీతో గెలిపించి బిఆర్ఎస్ సత్తచాటలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ కాలేరు శ్రీ వేణి, రూపు రెడ్డి గోపాల్ రెడ్డి,సతీష్, షరీఫ్,డాక్టర్ కే సంజీవ,మందరమేష్ తదితరులు ఉన్నారు



# గ్రామాభివృద్ధి నా కర్తవ్యం

## - సర్పంచ్ అభ్యర్థి బొమ్మ వీరస్వామి గౌడ్





జనగామ,ప్రతినిధి డిసెంబర్9 మేజర్ న్యూస్ సూర్య : గ్రామాభివృద్ధి నా కర్తవ్యం అని రఘునాథ్ పల్లి మండలం నిడిగొండ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి బొమ్మ వీరస్వామి గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. నిడిగొండ గ్రామ సర్పంచ్ గా అత్యధిక ఓట్లు వేసి గెలుపించగలరు అని కోరారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని రోడ్లు మరియు వాటర్ సమస్యలు ,అదర్శ గ్రామంగా జిల్లాలో మొదటిగా ఉండేట్లు చూస్తానని అన్నారు. వృద్ధుల కోసం,యువతకోసం, మహిళల కోసం ప్రత్యేక కార్యాచరణ చేస్తానని అన్నారు.

# ఆలోచించి గ్రామఅభివృద్ధిని ప్రోత్సహించండి

## - ఉంగరం గుర్తుకు ఓటు వేసిఅధిక మెజారిటీతో గెలిపించండి
## - కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ధరావత్ విజయ





నెల్లికుదురు డిసెంబర్ 9 మేజర్ న్యూస్ (సూర్య) కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ప్రతిపేదవాడికి న్యాయం జరుగుతుందని ఆలోచించి గ్రామ అభివృద్ధిని ప్రోత్సహించాలని కాంగ్రెస్ పార్టీ బలపరిచినసర్పంచ్ అభ్యర్థి ధరావత్ విజయ అన్నారు .మంగళవారం మండలంలోని శ్రీరాజ్యతండాలో ఇంటింటి ప్రచారంలో భాగంగా గ్రామస్తులతో సర్పంచ్ అభ్యర్థివిజయ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిని కోరుకునే గ్రామస్తులందరూ తనను ప్రోత్సహించితన గుర్తు అయినటు వంటి ఉంగరం గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని,కాంగ్రెస్ బలపరిచిన మూడవ వార్డుఅభ్యర్థి వాంకుడోత్ ప్రేమ్ కుమార్ గౌను గుర్తుకు ఓట్లు వేస గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులుకార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. వాంకుడోత్ శంకర్,శ్రీను, వంకుడోతు ప్రేమ్ కుమార్, బానోతు బద్రి ఉన్నారు,

# ఎన్నికల బరిలో నిల్చిన అభ్యర్థులకు నేడే శిక్షణ శిబిరం

## - ఆత్మకూరు ఎంపీడీవో ఎం. శ్రీనివాసరెడ్డి



ఆత్మకూరు డిసెంబర్ 09, మేజర్ న్యూస్ (సూర్య): డిసెంబర్ 9న విత్ డ్రాయల్ అనంతరము పోటీలో ఉన్న అభ్యర్థులకు నేడు ఉదయం 10 గంటలకు (అనగా బుధవారం) ఆత్మకూరు మండల కేంద్రంలోని జిఎస్ఆర్ ఫంక్షన్ హాల్ (సెలబ్రేషన్స్) స్పెక్ట్రా స్కూలు ప్రక్కన గల ఫంక్షన్ హాల్ నందు ఎన్నికల ప్రవర్తన నియమావళి అభ్యర్థుల ఖర్చుల వ్యయ వివరములపై శిక్షణా శిబిరము కలదు. ఇట్టి శిక్షణలో జిల్లా ఎన్నికల పరిశీలకులు, స్థానిక ఎమ్మార్వో సీఐ పాల్గొంటారు. ఇట్టి శిక్షణ ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహించబడును పోటీలో నిలిచిన ఆత్మకూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో సర్పంచి వార్డు సభ్యుల అభ్యర్థులు అందరూ హాజరు కాగలరని ఆత్మకూరు ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# ఆలోచించకుండా ఓటు వేస్తే ఐదేళ్లు బాధపడాలి



ఇనుగుర్తి డిసెంబర్ 09, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో సిపిఎం పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని మంగళవారం నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో భాగంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీ బలపరిచిన స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి గుజ్జునూరి బొందయ్య కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఊరి సమస్యలను కత్తిరించే కత్తెర గుర్తుకు ఓటు వేయాలని, ఆలోచించకుండా ఓటు వేస్తే ఐదేళ్లు బాధపడాల్సి వస్తుందని అన్నారు.అలాగే సిపిఎం పార్టీ బలపరిచిన వార్డు అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు బొబ్బల యాకుబ్ రెడ్డి, కావటి నర్సయ్య, చాగంటి కిషన్, బండి సత్యం, నీరుటి జలంధర్, గంజి సంజీవరెడ్డి,అల్లుగొండ సావిత్ర, సోమవరపు ఎల్లయ్య, ముద్ర కోల సారయ్య, ఆవుల ఉప్పలయ్య, సట్టు సోమయ్య, పేశెట్టి ఉప్పలయ్య, ఎండి యాకూబ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి నా కర్తవ్యం

## - స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి ఉమాపతి గౌడ్



జనగామ,ప్రతినిధి డిసెంబర్9 మేజర్ న్యూస్ సూర్య : గ్రామాభివృద్ధి నా కర్తవ్యం అని గ్రామ పంచాయతీ స్వాతంత్ర సర్పంచ్ అభ్యర్థి ఉమాపతి గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. చిట కోడురు గ్రామ సర్పంచ్ గా అత్యధిక ఓట్లు వేసి గెలుపించ గలరు అని కోరారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని రోడ్లు మరియు వాటర్ సమస్యలు ,అదర్శ గ్రామంగా జిల్లాలో మొదటిగా ఉండేట్లు చూస్తానని అన్నారు. వృద్ధుల కోసం,యువతకోసం, మహిళల కోసం ప్రత్యేక కార్యాచరణ చేస్తానని అన్నారు.

# ఆడపిల్లలకు రక్షణగా షీ టీం, భరోసా

## - శ్రీ చైతన్య టెక్నో స్కూల్ రెండవ బ్రాంచ్, మహబూబాబాద్ నందు షీ టీం భరోసా ఏహెచ్‌టియు అవగాహన కార్యక్రమం




మహబూబాబాద్ డిసెంబర్ 09మేజర్ న్యూస్(సూర్య) ఆడపిల్లలకు షీ టీం ,భరోసా టీమ్ లు రక్షణగా ఉంటుందని షీ టీం ఎస్ఐ సునంద, భరోసా ఎస్ఐ ఝాన్సీ అన్నారు.మంగళవారంజిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఆదేశాల టౌన్ పిఎస్ పరిధిలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ రెండవ బ్రాంచ్ లలో షీ టీం, భరోసా, మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం ఆధ్వర్యంలో షీ టీం ,భరోసా సంయుక్తంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోషల్ మీడియా ద్వారా తెలియని వ్యక్తులతో పరిచయాలు పెంచుకోకూడదని, తద్వారా నీ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకూడదన్నారు.చదువు మీద దృష్టి పెట్టాలని,చెడు ఆలోచనలకు తావివ్వకూడదని అన్నారు. అపరిచితుల ఫోన్ కాల్స్‌కి వ్యక్తిగత వివరాలు ఇవ్వకూడదని,వేధింపులు ఎదురైతే ధైర్యంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. విద్యార్థినిల భద్రతే షీ టీం లక్ష్యమని,మహిళలు ఎక్కువగా తెలిసిన వ్యక్తుల నుండే వేధింపులకు గురవుతున్నారని, అలాంటి సందర్భాల్లో ఎలాంటి భయం లేకుండా షీ టీంను సంప్రదించాలని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు.ఫిర్యాదుల కోసం సంప్రదించాల్సిన నంబర్లు:అత్యవసర నంబర్: 100, షీ టీం వాట్సాప్ నెంబర్ : 8712656935 సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ: 1930,విద్యార్థినిలు టి సేఫ్ యాప్‌ను ఉపయోగించడం ద్వారా ప్రయాణాన్ని సురక్షితంగా చేసుకోవచ్చని, సోషల్ మీడియాలో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేసి సైబర్ నేరాల బారిన పడకూడదని సూచించారు.ఒకవేళ సైబర్ నేరాల బారిన పడిన అధైర్య పడకుండా వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్1930 ఫిర్యాదు చేయాలని సూచించారు.ఈ సందర్భంగా గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ అవగాహన, పోక్సో చట్టం, మహిళా, బాలల రక్షణ చట్టాలు గురించి కొన్ని కొన్ని నిజ సంఘటనలను ఉదాహరణల ద్వారా విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ (ఈదుల పుసపల్లి రోడ్డు) బ్రాంచ్ హెడ్మాస్టర్ భార్గవి రెడ్డి, అధ్యాపక సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు,షీ టీం సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, అరుణ, పార్వతి, రమేష్,ఎహెచ్ టివియు సిబ్బంది సుప్రజ, భరోసా సిబ్బంది జోష్ణ పాల్గొన్నారు.



# గుడుంబా తయారు చేస్తే కఠిన చర్యలు తప్పవు





తరిగొప్పుల డిసెంబర్ 9 మేజర్ న్యూస్ సూర్య : గుడుంబా తయారు చేస్తే ఏంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఎక్సైజ్ ఎస్సై సైదులు అన్నారు తరిగొప్పుల మండలంలోని బొత్తల బర్రె గ్రామ శివారులో వ్యవసాయ క్షేత్రాలలో మంగళవారం రోజున తనిఖీలు నిర్వహించగా 100 లీడర్ల బెల్లం పానకాన్ని గుర్తించి ధ్వంసం చేశారు మండలంలో ఎవరైనా గుడుంబా తయారుచేసిన, దానికి సంబంధించిన ముడి సరుకులు విక్రయించిన, గుడుంబారు తయారుచేసి అమ్మిన రవాణా చేసిన అట్టివారిపైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సుధా మాధవి నరేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో ఎగిరేది గులాబీ జెండానే

- హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం
- ఓటు అడిగే హక్కు బిఆర్ఎస్ కే ఉంది
- ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు వంద శాతం గెలుపు ఖాయం
- మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్
- కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్ లో పలువురి చేరిక



దంతాలపల్లి, డిసెంబర్ 9 మేజర్ న్యూస్ (సూర్య): స్థానిక ఎన్నికల్లో ఎగిరేది గులాబీ జెండాయేనని మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ అన్నారు. మంగళవారం మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కొరకు ముమ్మర ప్రచారం చేపట్టారు. దంతాలపల్లి - వీరబోయిన కిషోర్ కుమార్,గున్నెపల్లి - పొన్నాల ప్రణవి, కుమ్మరికుంట్ల - దుబ్బాకుల సునీత వెంకన్న ,రేపోని - గూడెల్లి హరిహరి ,రామానుజపురం - మల్లం లింగన్న, వేములపల్లి - నవిల ప్రవీణ్,నిదానపురం - పూజారి రేణుక,దుబ్బతండ - గూగులోతు వెంకన్న ల గెలుపు కోరుతూ ఆయా అభ్యర్థుల గుర్తు చూపిస్తూ గ్రామాల్లో భారీ ర్యాలీ తీసి ప్రచార సమావేశాల్లో మాట్లాడుతూ కాంగ్రెస్ బాకీ కార్డును ఇంటింటికి అందించి ఆ పార్టీ వైఫల్యాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలను నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతుందని మండిపడ్డారు.రైతుబంధు ఇవ్వలేదు,రైతు రుణమాఫీ చేయలేదు,రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని,నిరుద్యోగ భృతి ఇస్తామని ఇవ్వలేదు,మహిళలకు ఇరువై ఐదు వందలు ఇవ్వలేదు, 6 గ్యారంటీల హామీలను అమలు చేయలేదని దుయ్యబట్టారు. ఓటు అడిగే హక్కు బిఆర్ఎస్ కే ఉందని అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని అన్నారు. ప్రతి గ్రామానికి తారు రోడ్డు,తాగునీటి వసతి కల్పించామని అన్నారు.రాష్ట్ర ప్రజల సొమ్మును కాంగ్రెస్ ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు పంచడమే పనిగా పెట్టుకుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ వద్ద డబ్బుంటే బిఆర్ఎస్ వెంట జనం ఉన్నారని వారే కాంగ్రెస్కు బుద్ధి చెప్తారన్నారు. స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు వంద శాతం గెలుపొందడం ఖాయం అన్నారు. ఆపత్కాలంలో పార్టీలోకి వచ్చిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ





ఇచ్చారు.దంతాలపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి రెడ్యానాయక్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ధర్మారపు వేణు,మాజీ రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ ఒలాద్రి మల్లారెడ్డి,సామాజిక విద్యావేత్త సేను రాజేష్,నాగిరెడ్డి వెంకటరెడ్డి, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు చిల్ల రామకృష్ణ,తండా రాములు,మద్దిరాల వీరస్వామి,పాక ధర్మయ్య,గుండె రామనర్సయ్య, యాకయ్య, జనార్దన్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# లింగాలఘణపూర్ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా నన్ను ఆశీర్వదించండి

- సర్పంచ్‌గా గెలిపిస్తే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా
- ఎడ్ల లావణ్య రాజు



లింగాలఘణపురం డిసెంబర్ 9 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపురం చివరి రోజు ప్రచారం జోరుగా సాగింది బిఆర్ఎస్ అభ్యర్థి ఎడ్ల లావణ్య రాజు ఇంటింటికి తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు. అనంతరం మాట్లాడుతూ పార్టీని చూసో, అభ్యర్థిని చూసో గ్రామ పంచాయతీలకు సంబంధించి నిధులు విడుదల చేయడం ఉండదు అది ఎవరైనా నేరుగా గ్రామపంచాయతీ ఖాతాలోనే పడుతుంది.అలాంటి గ్రామ పరిపాలన వ్యవస్థ, ప్రజల భాగస్వామ్యంతో ఎలా అభివృద్ధి చేసుకోవచ్చో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా 15 రాష్ట్ర ఫైనాన్స్ నుండి వచ్చే ఫండ్ ఏంటో గ్రామ అభివృద్ధికి ఎలా నిధులు తీసుకురావాలో మన ఊరి సమస్యలు ఏమిటో అవి ఎలా పరిష్కారం చేయాలో సంపూర్ణ అవగాహన కలిగిన వ్యక్తిగా గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఒక సేవకుడిగా మన ఊరి బాగు కోసం మీ ముందుకు వస్తున్నా..! ఆదరించండి.మీరు ఆదరిస్తే ఒక అవకాశాన్ని కల్పిస్తే గ్రామానికి ఏమి కావాలో ఎలా అభివృద్ధి చేయాలో ఒక విజన్ తో మీ అందరి భాగస్వామ్యంతో అభివృద్ధి చేసుకుందాం నన్ను ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలందరినీ వేడుకుంటున్నాను మీ ఎడ్ల లావణ్య - రాజు లింగాలఘనపూర్ బిఆర్ఎస్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి.

# అవకాశం కోసం కాదు అభివృద్ధి కోసం పోరాడుతున్నాం

- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత
- మోసపూరిత వాగ్దానాలు చేసే ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుదాం
- ఎమ్మెల్సీ రవీందర్రావు
- బారాస సర్పంచ్ అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించండి



నెల్లికుదురు డిసెంబర్9 మేజర్ న్యూస్(సూర్య) అభివృద్ధిలేక కుంటుపడుతున్న వ్యవస్థలో అవకాశం కోసం కాకుండా అభివృద్ధి కోసం పోరాడుతున్నామని బారాస జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎంపీ మాలోతు కవిత అన్నారు. మంగళవారం మండలంలోని నైనాల, నెల్లికుదురు గ్రామాలలో బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు యాసం సంధ్యరమేష్ బ్యాటు గుర్తు, పులి రామచంద్రుబ్యాట్ గుర్తుకుఓటు వేయాలని ఇంటింటి ప్రచారంలో భాగంగావారికి మద్దతుగా బిఆర్ఎస్ జిల్లాఅధ్యక్షురాలు కవిత, ఎమ్మెల్సీ తక్కెలపల్లి రవీందర్రావుప్రచారంలో పాల్గొని మాట్లాడుతూబిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రతి ఒక్క వర్గానికి మేలు చేసే విధంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు పరిచామని,చిన్న చిన్న గల్లీల నుండి రహదారులు, కళాశాలలోఅనేక అభివృద్ధి పనులు చేయించు కున్నామని అన్నారు.కాంగ్రెస్ వచ్చినప్పటి నుండి ప్రజలకు ప్రతి దాంట్లోనూ ఇబ్బందులు



అవకతవకలుహామీలు అమలు పరచక, అమలు పరిచిన హామీలు పూర్తిగా అమలు లోకి తీసుకు రాక ప్రజలను అవస్థలు పెడుతు న్నారని అన్నారు. స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించి ప్రజలను మోసం చేయడం అంత ఈజీ కాదు అని నిరూపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పరిపాటి వెంకట్ రెడ్డి,వెన్నాకుల శ్రీను,పట్టణ అధ్యక్ష కార్యదర్శులు గొట్టిముక్కుల ఆదిరెడ్డి,వరిపెల్లి వెంకటేష్, మండల యూత్ అధ్యక్షులు హెచ్ అశ్విన్,వీరగాని మల్లేశం,బిచ్చా నాయక్,కందగట్ల వెంకటేష్,కావటి కొమురెల్లి,ప్రభాకర్,కడారి వెంకటరమణ,బాణాల సంజీవ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళ ప్రాణాలను కాపాడిన వరంగల్ మెడికవర్ హాస్పిటల్

- హృదయ, కిడ్నీ సమస్యలతో వచ్చిన 51 ఏళ్ల రోగిపై విజయవంతమైన అత్యాధునిక చికిత్స



వరంగల్, డిసెంబర్ 9, మేజర్ న్యూస్ సూర్య : తీవ్ర ఛాతినొప్పి, ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది లక్షణాలతో 10 రోజులుగా బాధపడుతున్న 51 ఏళ్ల అక్కరపు రేణుకను కుటుంబ సభ్యులు అత్యవసరంగా వరంగల్ మెడికవర్ హాస్పిటల్ కు తీసుకురాగా ఆసుపత్రిలో చేసిన ప్రారంభ పరీక్షల్లోనే హృదయం, మూత్రపిండాలకు సంబంధించిన తీవ్రమైన సమస్యలు బయటపడ్డాయి.రోగిని పరిశీలించిన డాక్టర్ శ్రవణ్ కుమార్ రాంపెల్లీ, కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, వివరించగా రోగికి అన్‌స్టేబుల్ యాంజైనా, అలాగే ఎడమ రెనల్ ఆర్టరీలో ప్రమాదకరమైన నిలిచిపోయే స్థాయి బ్లాకేజ్ ఉన్నట్లు నిర్ధారించారు. దీనితో పాటు ఉన్న కిడ్నీ సమస్యలు పరిస్థితిని మరింత క్లిష్టతరం చేశాయి. దీంతో కార్డియాలజీ, నెఫ్రాలజీ విభాగాల మధ్య సమన్వయం ఎంతో కీలకమైంది. డా. జె. శ్రావణ్, కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్, చికిత్సలో భాగస్వామ్యమై రోగి స్థితిని స్థిరం చేయడంలో ప్రధాన పాత్ర పోషించారు.ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ బృందం చేపట్టిన అత్యాధునిక ప్రక్రియలో, రెనల్ ఆర్టరీలోని అడ్డంకిని తొలగించి రక్తప్రసరణను పునరుద్ధరించడం విజయవంతంగా పూర్తి చేశారు. ఈ విధానంతో రోగి పరిస్థితి వేగంగా మెరుగుపడినట్లు తెలిపారు. చికిత్స అనంతరం రోగి ఆరోగ్యం స్థిరపడడంతో ఆమెను డిశ్చార్జ్ చేశారు. కుటుంబ సభ్యులు మెడికవర్ వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# సర్పంచ్ ఎన్నికల్లో చివరి రోజు కార్నర్ మీటింగ్లతో దూసుకెళ్తున్న బిఆర్ఎస్

- పాల్గొన్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి
- బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తే నీలిమ హాస్పటల్లో మీ అందరికీ ఫ్రీ వైద్యం
- స్వంత నిధుల నుంచి నెల్లుట్ల లైబ్రరీకి 5 లక్షలు హామీ



లింగాలఘణపురం డిసెంబర్ 9 మేజర్ న్యూస్ (సూర్య) : నెల్లుట్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నల్ల మల్లయ్య (లాజర్) ప్రచార కార్యక్రమంలో భాగంగా జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రచారంలో మాట్లాడుతూ నెల్లుట్ల గ్రామ ప్రజలు ఫుట్ బాల్ గుర్తుకు ఓటేసి నల్ల మల్లయ్య లాజర్ నీ అధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపు ఇచ్చారు.మీ గ్రామంలో ఏమైనా ఏ వ్యక్తికి అనారోగ్య సమస్యలు ఉన్న ఒక్క ఆధార్ కార్డు ఉండి చూపిస్తే నా హాస్పటల్లో మీ అందరికీ ఫ్రీ వైద్యం చేస్తానని నెల్లుట్ల గ్రామ వాసులకు మాట ఇచ్చారు. నెల్లుట్ల గ్రామ లైబ్రరీకి నా సొంత నిధుల నుంచి 5 లక్షల రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చారు. సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నల్ల మల్లయ్య లాజర్ నీ భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలకు పిలుపు ఇచ్చారు.

# కుందారం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

- మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తు పై వేసి ఆశీర్వదించండి
- కాంగ్రెస్ బలపరచిన సర్పంచ్ అభ్యర్థి కూకట్ల రాజునీ భారీ మెజారిటీతో గెలిపించండి
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి





లింగాలఘణపురం డిసెంబర్ 9 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపురం మండలం కుందారం గ్రామంలో కార్నర్ మీటింగ్ లో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద వర్గాల సంక్షేమానికి చిత్తశుద్ధితో పని చేస్తోందని లింగాలఘణపూర్ మండలంలో కుందారం గ్రామం కాంగ్రెస్ పార్టీ కంచుకోట అని తెలిపారు. కుందారం గ్రామం అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కూకట్ల రాజు ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపిస్తే కుందారం గ్రామానికి 100 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.గతంలో 10ఏళ్ళు అధికారంలో గ్రామాలను, అభివృద్ధిని పట్టించుకోని వారు ఇప్పుడు ఎం చేస్తారని ప్రశ్నించారు. అధికారంలేదు, ఎమ్మెల్యే లేదు, ఎంపీ లేదు ఎలా అభివృద్ధి చేస్తారని అన్నారు. గ్రామంలో ఏ అభివృద్ధి జరగాలన్న ప్రభుత్వ సహకారం కావాలని అన్నారు. గ్రామంలో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కూకట్ల రాజును భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు లొక్కుంట్ల ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, ప్రజలు పాల్గొన్నారు.



# అవకాశం ఇవ్వండి గిర్నిబావిని అభివృద్ధి చేస్తా: పల్లకొండ శ్రీను

- యువ నాయకులను ఆశీర్వదించండి
- గ్రామపంచాయతీకీ సెంట్రల్ ఫండ్ ఇచ్చిన అభివృద్ధి చేస్తలేరు
- రోడ్లు,డ్రైనేజీలు పరిస్థితి అధ్వానం
- నాకు ఓటు వేసి గెలిపిస్తే వీధిలైట్లు,బస్తీ దావకాన,రేషన్ షాప్,రెండు అంగన్వాడి సెంటర్లు తెస్తా



నర్సంపేట నవంబర్ 9 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం గిర్నిబావి గ్రామ సర్పంచ్ బిజెపి అభ్యర్థి పల్లకొండ శ్రీను ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ గ్రామానికి అధిక శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం నుండి వస్తుందని కానీ ఆ నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నట్లు ప్రచారం చేస్తుంది అన్నారు.కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను ఎలా వాడుకోవాలో వారికి తెలుస్తలేదని మాకు అవకాశం ఇస్తే రావలసిన నిధుల కంటే అధికంగా తీసుకువచ్చి సరియైన పద్ధతిలో ఆ నిధులను వాడి గ్రామ అభివృద్ధి చేస్తానని అన్నారు.ఈ ఒకసారి నాకు అవకాశం కల్పిస్తే గిర్నిబావికి అభివృద్ధి రుచి చూపిస్తానని. ఇన్ని సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్,బీఆర్ఎస్లు రోడ్లు,డ్రైనేజీలు నిర్మించడం లో జాప్యం చేశాయని గ్రామ పంచాయతీ బిల్డింగును కూడా పూర్తి చేయలేకపోయాయి అని ఎద్దేవా చేశారు.ఇప్పడి వరకు గ్రామంలో హనుమాన్ గుడి మాత్రమే ఉందని అది కూడా సరియైన సదుపాయాలు లేకుండా ఉందని నాకు అవకాశం ఇస్తే హనుమాన్ గుడికి అనుసంధానంగా రాముల వారి గుడిని నిర్మిస్తానని వాటితో పాటు వీధి దీపాలు,రెండు అంగన్వాడి సెంటర్లు,రేషన్ షాప్ తో పాటు బస్తీ దావకానాను గిర్నిబాయి గ్రామానికి తీసుకువచ్చి అభివృద్ధికి పాటుపడతానని ఆయన అన్నారు. కాబట్టి గ్రామ ప్రజలు ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించ వలసిందిగా గ్రామ ప్రజలను కోరారు



# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

- తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన గొప్ప నాయకురాలు సోనియా
- కాంగ్రెస్ నేతలు దొమ్మటి సాంబయ్య, బొచ్చు చందర్

పరకాల, డిసెంబర్ 9 ,మేజర్ న్యూస్ సూర్య, కాంగ్రెస్ పార్టీ అధినేత, పార్లమెంట్ సభ్యురాలు సోనియా గాంధీ 79 వ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథులుగా పిసిసి మాజీ ఉపాధ్యక్షులు దోమ్మటి సాంబయ్య, హనుమకొండ కాంగ్రెస్ సేవాదాల్ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ హాజరైనారు. మొదట కేక్ కట్ చేసి హనుమకొండ జిల్లా ప్రజల పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సోనియా గాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ పార్టీ అధినేత అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ప్రతియేటా ఘనంగా నిర్వహిసున్నామని వారు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తు, ప్రజల, పార్టీ పక్షాన శుభాకాంక్షలు తెలిపారు. వారి త్యాగం చిరస్మరణీయమని అన్నారు. అలాంటి కుటుంబం లో నుంచి వచ్చిన సోనియా గాంధీని బీజేపీ నాయకులు ఎన్నో సార్లు అపనిందలు, అవమానాలు చేసిన నిలదొక్కుకున్న విషయాన్ని గుర్తు చేశారు. మెట్టినింటికి వచ్చి గాంధీ వారసత్వం ఎలా ఉంటుందని అవహేళన చేసిన మూరు?లు బీజేపీ నాయకులు అని అన్నారు. ఆనాడు దేశానికి ప్రధానమంత్రి అయ్యే అవకాశం వచ్చినప్పుడు కూడా మన్మోహన్ సింగ్ ను ప్రధానిగా చేసిన నాయకురాలు సోనియా గాంధీ అని బొచ్చు చందర్ తెలిపారు. దేశంలో రూపాయి పతనం, ఇండిగో విమానాల రద్దును ప్రజల నుంచి తప్పుదోవ పట్టించేలా ప్రధాని మోడీ నెహ్రూను విమర్శించడం సరికాదన్నారు. దేశంలో జరుగుతున్న ఆర్థిక సంక్షోభం పై బీజేపీ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా దొమ్మటి కవిత, టిపిసిసి మాజీ ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు బొచ్చు చందర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లక్కపేట మామునూరి రాజు, మాజీ పిఏసిఎస్ చైర్మన్ క్రాంతి రమేష్, కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు నిట్టె బాలరాజ్, మాజీ సర్పంచ్ అల్లం రఘునారాయణ, మండల కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు ధూమాల కిషోర్, మాజీ వార్డ్ మెంబర్ దుమ్మాటి శ్రీనివాస్, చార్లెస్ దొమ్మాటి దాస్ యూత్ కాంగ్రెస్ అల్లం శ్రీరామ్, అల్లం సత్యనారాయణ, అల్లం రామరాజు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



# గ్రామ అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్‌ని గెలిపించాలి: వెంకటేశ్వర్లు





నర్సంపేట నవంబర్ 9 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం గిర్నిబావి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మీడియాతో మాట్లాడుతూ గిర్నిబావి గ్రామ అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించాల్సిందేనని అన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ గ్రామానికి చేసింది ఏమిలేదని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నన్ను గెలిపిస్తే నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో అత్యధిక నిధులను తీసుకువచ్చి గ్రామ అభివృద్ధి పాల్పడుతనని అన్నారు. గత సర్పంచులు సైడ్ కాలువలు,రోడ్లు నిర్మించలేకపోయారని నాకు అవకాశం ఇస్తే ప్రభుత్వం సహకారంతో సైడ్ కాలువను,రోడ్లను నిర్మించి చూపిస్తానని అన్నారు.గత ఐదు సంవత్సరలలో గ్రామ పంచాయతీ భవనం కూడా నిర్మించలేకపోయారంటే వాళ్ళ పాలనా ఏ విదంగా ఉందో అర్థం చేసుకోవచ్చానరు. వీధి దీపాలు,అంగన్వాడి సెంటర్లు,రేషన్ షాపులు,బస్తీ ధాబాగానా తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు.

# జనరల్ స్థానాల్లో ఉన్న బీసీ అభ్యర్థులను పార్టీలకతీతంగా గెలిపించండి

- మోసం చేసిన పార్టీలకు బుద్ధి చెప్పాలంటే బీసీలు సర్పంచ్ సీట్లను అత్యధికంగా కైవసం చేసుకోవాలి
- ఈనెల 15న ఢిల్లీలో పార్లమెంట్ ముట్టడిస్తాం
- చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణలో వడ్ల కొండ వేణుగోపాల్ గౌడ్ వెల్లడి




హసన్పర్తి, డిసెంబర్ 9, మేజర్ న్యూస్ (సూర్య) : బీసీలను మోసం చేసిన రాజకీయ పార్టీలకు బుద్ధి చెప్పాలంటే ప్రస్తుతం జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలలో జనరల్ స్థానాల్లో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులను పార్టీలకతీతంగా గెలిపించి బీసీల రాజకీయ చైతన్యన్నీ చాటి చెప్పాలని బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ జిల్లాలోని బీసీలకు పిలుపునిచ్చారు. హన్మకొండ బాలసముద్రంలోని ప్రెస్ క్లబ్ లో మంగళవారం బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 15,16 వ తేదీలలో చేపట్టబోయే పార్లమెంట్ ముట్టడి వాల్ పోస్టర్ ను బీసీ జేఏసీ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వడ్లకొండ వేణు గోపాల్ గౌడ్ మాట్లాడుతూ.. చట్టబద్ధంగా 43శాతం రిజర్వేషన్లు ఇవ్వలేమని, పార్టీపరంగా 60 శాతం ఇస్తామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ పార్టీ మొన్న గాంధీభవంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో గానీ, మక్తల్, కొత్తగూడెం, హుస్నాబాద్ లలో జరిగిన బహిరంగ సభలో గానీ సీఎం రేవంత్ రెడ్డి గానీ, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లు ఆ మాటే మాట్లాడడం లేదని, బీసీలను మోసగించడానికి 60 శాతం అంటూ డ్రామాలాడారని ఆయన మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ఢిల్లీ పర్యటనలో ప్రధాని నరేంద్ర మోడీని కలిసిన సందర్భంలో 42శాతం బీసీ రిజర్వేషన్ల గురించి ప్రధానితో చర్చించకపోవడం బీసీలను నయవంచనకు గురిచేయడం కాదా.. అని ఆయన ప్రశ్నించారు. కనీసం తమ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీనీ కలిసిన సందర్భంలో బీసీ రిజర్వేషన్ల బిల్లుపై పార్లమెంటు స్తంభింపజేసి కేంద్రం పై ఒత్తిడి పెంచాలని, పార్లమెంట్ నడుస్తున్నందున పార్లమెంట్లో కార్యాచరణ పై ఎందుకు చర్చించలేదో బీసీ సమాజానికి సీఎం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అడగాల్సిన కాంగ్రెస్ అడగడం లేదని, చేయాల్సిన బిజెపి బీసీ రిజర్వేషన్ల బిల్లు ను తొక్కిపెడుతుందని, బీసీలను నమ్మించి మోసం చేయడంలో బిజెపి కాంగ్రెస్ దొందు దొందేనని, వారి అబద్ధాలకు ఎన్ని అవార్డులు ఇచ్చిన సరిపోవని ఆయన ఎద్దేవ చేశారు. 42శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తే రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు 5380 సర్పంచ్ స్థానాలు దక్కేవని, బీసీ రిజర్వేషన్లను 17 శాతం కు తగ్గించడం వలన కేవలం 2300 సర్పంచ్ సీట్లు బీసీలకు వచ్చినవి.. ఇలా బీసీలను మోసం చేశారని, రాజకీయ పార్టీలు బీసీలకు చేసిన మోసానికి బుద్ధి చెప్పాలంటే రాష్ట్రంలోని జనరల్ స్థానాలలో నిలబడిన బీసీ అభ్యర్థులను పార్టీలకతీతంగా గెలిపించి సర్పంచ్ ఎన్నికలలో బీసీల సత్తాను చాటి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్ లో ఆమోదించాలని ఈనెల 15వ, తేదీన ఢిల్లీలో పార్లమెంటును ముట్టడించడానికి జిల్లా నుండి పార్టీలకతీతంగా వేలాదిమంది ఢిల్లీకి తరలి రావాలని, 16వ తేదీన ఢిల్లీలో జరిగే అఖిలపక్ష సమావేశాన్ని విజయవంతం చేయాలని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నేతలు దొడ్డపల్లి రఘుపతి, డాక్టర్ చిర్ర రాజు, బోనగాని యాదగరి గౌడ్, తమ్మేల శోభరాణి, తెల్ల సుగుణ, కిషోర్ భీమగాని యాదగిరి, బక్కి అవినాష్ పాల్గొన్నారు.

# సమన్వయంతో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలి

- కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి
- అధికార పార్టీ సర్పంచులను గెలిపించుకుంటేనే అభివృద్ధి జరుగుతుంది
- స్థానిక సంస్థల ఎన్నికలపై దిశా నిర్దేశం చేసిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

ఆత్మకూరు డిసెంబర్ 09, మేజర్ న్యూస్ (సూర్య): మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని జి ఎస్ ఆర్ గార్డెన్స్ నందు ఆత్మకూరు, దామెర, నడికుడా మండలాల పరిధిలోని కాంగ్రెస్ రాష్ట్ర, జిల్లా, బ్లాక్ స్థాయి నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, బూతు అధ్యక్షులతో స్థానిక సంస్థల ఎన్నికలపై పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను తీసుకెళ్లి అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై దిశా నిర్దేశం చేశారు. పాత కొత్త తేడా లేకుండా సమన్వయంతో కలిసికట్టుగా పనిచేస్తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ఓటు అడిగే హక్కు ఒక కాంగ్రెస్ పార్టీకే ఉందని, గత రెండు సంవత్సరాలుగా మనం చేసిన, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రచార అస్త్రాలుగా ఉపయోగించుకొని ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించాలన్నారు. ప్రజలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పై నమ్మకం కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మాజీ ఎమ్మెల్యే ములుగూరి బిక్షపతి, ఎన్నికల పరిశీలకులు విజయ్, ఏఎంసీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, ఆత్మకూరు, దామెర, నడికుడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కమలాపురం రమేష్, మన్నెం ప్రకాశ్ రెడ్డి, బుర్ర దెవెందర్ గౌడ్ ,ఎన్నికల ఇంచార్జీ లు ఆత్మకూరు సంపత్ , కోయ్యడ శ్రీను, సోద రామకృష్ణ, మాజీ ఎంపీపీ లు మార్క సుమలత రజనికర్, మాజీ జెడ్పీటీసీ లు పాడి కల్పనా, కక్కేర్ల రాధిక రాజు, మాజీ సర్పంచులు కంచ రవికుమార్ , ఆయా గ్రామాల ఎన్నికల ఇంచార్జీలు, ఆయా మండలాల సమన్వయ సభ్యులు, ఆయా మండలాల వర్కింగ్ ప్రెసిడెంట్ లు, నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్, ఆయా మండలాల యూత్ ప్రెసిడెంట్లు, ప్రచార కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



## ఊరు అభివృద్ధే ధ్యేయం

### – సర్పంచ్ అభ్యర్థి కొర్ర గోపాల్



భీమదేవరపల్లి, డిసెంబర్ 09(మేజర్ న్యూస్ సూర్య): వీరభద్రనగర్ పంచాయతీ సర్పంచ్ పదవికి బరిలో ఉన్న కొర్ర గోపాల్ గ్రామాభివృద్ధికై ముందుండి పనిచేస్తానని తెలిపారు. గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం ఐదు గుంటల స్థలాన్ని తన సొంత ఖర్చులతో కొనుగోలు చేసి అందించనున్నట్లు ప్రకటించారు. తండ్రి మంక్యా నాయక్ స్ఫూర్తితో ప్రజా ప్రయోజనాల కోసం కృషి చేయడం తమ కుటుంబ సంప్రదాయమని గోపాల్ చెప్పారు. గ్రామంలోని ప్రధాన రహదారుల మరమ్మతులు, తండాకు సబ్‌స్టేషన్ ఏర్పాటు, తండా నుంచి ముత్తారం తండా మధ్య ప్రధాన రహదారి నిర్మాణం, తండాలో త్రాగునీటికి శాశ్వత ఏర్పాట్లు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడానికి కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. ఊరు బాగుపడడమే తన ప్రాధాన్యమని, ప్రజలు ఒక అవకాశాన్ని ఇవ్వాలని తండావాసులను కోరారు.

## బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన గ్రామాల వారిగా సర్పంచ్ అభ్యర్థులు



ఆత్మకూరు డిసెంబరు 09, మేజర్ న్యూస్ (సూర్య): మంగళవారం పంచాయతీ ఎన్నికల్లో ఆత్మకూరు మండలంలోని గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల జాబితాను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ..బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషిచేయాలని పిలుపునిచ్చారు.

**గ్రామాల వారిగా సర్పంచ్ అభ్యర్థుల వివరాలు :** అక్కంపేట– వాసరిరాజు ,ఆత్మకూరు–పాపని రూపాదేవి రవీందర్, కటాక్షపూర్–శిరంశెట్టి పవిత్ర సుమన్,ఆగ్రంపాడ్ – వంచ సాంబశివ రెడ్డి,హౌస్ బూజుర్గ్ – గుండెబోయిన బాలకృష్ణ, లింగమడుగుపల్లి–వేముల నవీన్, నాగయ్యపల్లె –పోగుల సుగుణాకర్, కామారం –తోట లక్ష్మి కుమారస్వామి,నీరుకుల్ల –తడక నీరజ శ్రీనివాస్,తిరుమలగిరి –ఇరుసడ్ల రాధిక కుమారస్వామి, మల్కపేట – అంకతి విజయ బాబు ,గూడెప్పాడ్ – బొటికే విష్ణు (సందీప్),పెద్దాపూర్ – వేల్పుల సురేష్,పెంచికలపేట –మందపెల్లి మిరియ ప్రసాద్,కొత్తగట్టు –కన్నం ప్రియాంక నవీన్. బిఆర్ఎస్ లో చేరిన మాజీ ఉప సర్పంచ్ : ఆత్మకూరు మండలం నాగయ్యపల్లె గ్రామ మాజీ ఉప సర్పంచ్ పోగుల సుగుణాకర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తూ పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరినారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి మాజీ ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్, నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## డిస్ట్రిబ్యూషన్ పాయింట్‌లో ఏసీపీ తనిఖీ



భీమదేవరపల్లి, డిసెంబర్ 09(మేజర్ న్యూస్ సూర్య): గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికల నేపథ్యంలో భీమదేవరపల్లి మండల కేంద్రంలోని డిస్ట్రిబ్యూషన్ పాయింట్‌ను ఖాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అంతరాయం కలగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన తెలిపారు. డీసీపీ, ఏసీపీ, ఇద్దరు ఇన్స్పెక్టర్లు, 11 మంది ఎస్ఐ లు సహా మొత్తం 140 మందితో భద్రతా బందోబస్తు ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఎంపీడీవో వీరేశం, సీఐ పులి రమేష్ గౌడ్, ఎస్ఐ ఎం. రాజు పాల్గొన్నారు.

# కటాక్షపూర్ లో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కాంగ్రెస్‌లో చేరిక



ఆత్మకూరు డిసెంబర్ 09, మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండలంలోని కటాక్షపూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. గ్రామ బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు, గత 30 సంవత్సరాలుగా బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్న సీనియర్ నాయకుడు సీపతి కుమార్ మంగళవారం ఆ పార్టీకి రాజీనామా చేశారు. అనంతరం ఆయన కాంగ్రెస్ మండల సమన్వయ కమిటీ సభ్యులు ఎం.ఏ. గఫూర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సీపతి కుమార్‌ను గఫూర్ సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గఫూర్ మాట్లాడుతూ, సీపతి కుమార్, కృష్ణ వంశీ, పూజారి దామోదర్, దిలీప్, బొమ్మగాని రాజు వంటి నాయకుల చేరికతో కాంగ్రెస్ పార్టీ బలపడ్డదని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే తమ పార్టీ ప్రధాన లక్ష్యమని, కటాక్షపూర్ గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు మాలగాని మల్లయ్య, ఉపాధ్యక్షులు కంది బిక్షపతి, ఒ. ప్రశాంత్, షాదిక్, ఉప్పు రవి, సతీష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సౌండ్ పొల్యూషన్ చేస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్య తప్పదు



జనగామ టౌ న్ సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్ సూర్య : వరంగల్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్ ఉత్తర్వుల మేరకు ఎస్ హెచ్ ఓ జనగామ సత్యనారాయణ రెడ్డి మరియు ట్రాఫిక్ ఎస్ఐ చెన్నకేశవ ట్రాఫిక్ సిబ్బందితో కలిసి జనగామ పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి జనగామ పట్టణంలో సౌండ్ పొల్యూషన్ చేస్తూ ప్రజలకు ఇబ్బంది కల్గిఉన్న ఆరు రాయల్ ఎన్ఫీల్డ్ వాహనాలను గుర్తించి వాటి నుంచి సైలెన్సర్ సీజ్ చేసి వాహన యజమానులకు తగు జరిమన విధించడం జరిగినది , కావున జనగామ పట్టణంలో సౌండ్ పొల్యూషన్ చేస్తూ ప్రజలను ఇబ్బందిలకు గురిచేసిన ,భయ బ్రాంతులకు గురిచేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడును

# గ్రామాభివృద్ధి నా లక్ష్యం

## – హనుమంతపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి ఇరుగు మమత-మహేందర్



జనగామ,జిల్లా. సూర్య ప్రతినిధి డిసెంబర్ 09 మేజర్ న్యూస్): జనగామ జిల్లాలో హనుమంతపురం గ్రామాభివృద్ధి నా లక్ష్యం అని గ్రామపంచాయతీ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి మమత అన్నారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా గ్రామంలో ప్రజలతో సమావేశం ఏర్పరచుకున్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హనుమంతపూర్ గ్రామ సర్పంచ్ గా ఉంగరం గుర్తుకు అత్యధిక ఓట్లు వేసి గెలుపించగలరు అని కోరారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని, అదర్శ గ్రామంగా జిల్లాలో మొదటిగా ఉండేట్లు చూస్తానని అన్నారు. వృద్ధుల కోసం, యువతకోసం, మహిళల కోసం ప్రత్యేక కార్యాచరణ చేస్తానని అన్నారు.

# ముల్కనూర్ ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి

## – మాజీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్



భీమదేవరపల్లి, డిసెంబర్ 09(మేజర్ న్యూస్ సూర్య) : గ్రామాభివృద్ధి దిశగా అడుగులు వేయగల నాయకుడిని ఎన్నుకోవాలని ముల్కనూర్ ప్రజలకు కుడా మాజీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ సూచించారు. ముల్కనూర్ సర్పంచ్ అభ్యర్థి దార్న శ్రీనివాస్ మంగళవారం నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ సర్పంచ్ బరిలో నిలుస్తున్న బీసీ బిడ్డ శ్రీనివాస్‌ను ప్రజలు ఆదరించి గెలిపించాలని, గ్రామ సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించ గల సామర్థ్యం ఆయనకు ఉందని పేర్కొన్నారు. అందరికీ అందుబాటులో ఉండి, గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పని చేసే అభ్యర్థికి అవకాశమివ్వాలని గ్రామస్తులను కోరుతూ, కత్తెర గుర్తుకు ఓటు వేసి శ్రీనివాస్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు





జనగామ టౌన్ డిసెంబర్ 9 మేజర్ న్యూస్ సూర్య : సోనియా గాంధీ 78వ జన్మదినం సందర్భంగా జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతల మధ్య కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లకావత్ లక్ష్మీనారాయణ మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ప్రధాత భారత రాజకీయాల్లో విలువలు, నిబద్ధతకు ప్రతీక అయిన సోనియా గాంధీ 78వ జన్మదిన సందర్భంగా రాష్ట్రం లో అన్ని జిల్లాలో కలెక్టర్ కార్యాలయాల్లో తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ జరగడం గర్వకారణంగా ఉందని,దేశం, ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసిన నాయకురాలు. సోనియాగాంధీ కాంగ్రెస్ పార్టీని కష్టకాలంలో ముందుకు నడిపించిన దృఢ నాయకత్వంతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన సోనియాగాంధీ అని తెలిపారు.

# నేడు అయ్యప్ప స్వామి మహా పడిపూజ



దంతాలపల్లి డిసెంబర్ 9 మేజర్ న్యూస్ (సూర్య ): నేడు దంతాలపల్లి మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వర ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప స్వామి గ్రామ మహా పడిపూజ నిర్వహించనున్నట్లు అయ్యప్ప స్వామి సేవా సమితి గురు స్వాములు తెలిపారు. దంతాలపల్లి మండల పరిసర ప్రాంతాల్లో అయ్యప్ప,శివ,హనుమ మాలధారణ ధరించిన స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న పైస రాజశేఖర్

## – ఇంటింటా ప్రచారం వీధులన్నీ సందడి



బచ్చన్నపేట, డిసెంబర్ 09 (మేజర్ న్యూస్ సూర్య): గ్రామపంచాయతీ ఎన్నికల ప్రకటన వెలువడిన రోజు నుంచే మండల వ్యాప్తంగా రాజకీయ వేడి పెరుగుతూనే ఉంది. ఇప్పుడు పోలింగ్ రోజు దగ్గరపడుతుండటంతో సర్పంచ్ అభ్యర్థి పైస రాజశేఖర్ ప్రచారాన్ని మరింత ఉధృతంచేశారు. ప్రతి ఓటర్ ను తమ వైపు తిప్పుకునే ప్రయత్నాల్లో ముమ్మరంగా నిమగ్నమయ్యారు. గ్రామాల్లో అంతా ప్రచార సందడి ఉదయం తొందరగానే అభ్యర్థులు, వారి అనుచరులు గ్రామ వీధుల్లోకి రావడంతో పల్లెలు సందడిగా మారుతున్నాయి. ఇంటింటికీ వెళ్లి ప్రజలను పలకరించటం, తమ అభ్యర్థిత్వానికి గల కారణాలు వివరించడం, పరిష్కరించాల్సిన సమస్యలను గుర్తుచేయడం ఇలా ప్రతి ఇంట్లో ఎన్నికల జోష్ కనిపిస్తోంది. చాయ్ దుకాణాలు, రచ్చబండలు, పాలు తీసుకునే లైన్లు ఎక్కడ చూసినా ప్రధాన చర్చ పైసా రాజశేఖర్ గెలుస్తారని పోటీ కఠినంగా మారడంతో అభ్యర్థులు తమ ప్రచార వ్యూహాలను మారుస్తున్నారు. చిన్న సమావేశాలు, డోర్ టు డోర్ సందర్శనలు,చర్యలు గట్టిగా కాపాడుకునే ప్రయత్నాల్లో ఉన్నారు.పోలింగ్ రోజున ఎవరి వర్గం కార్యాచరణ ఎలా ఉంటుందన్న దానిపై అందరి చూపు నిలిచింది. చాలా గ్రామాల్లో ఉత్కంఠభరిత పోటీ నెలకొన్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఇంకా 3 రోజులు మిగిలుండడంతో ప్రచారం మరింత దూకుడుతో సాగనుందని స్పష్టమైంది.

# నర్మెట్ట గ్రామంలో జోరుగా నడుస్తున్న బిజెపి ప్రచారం

## – నర్మెట గ్రామ పంచాయతీ బిజెపి సర్పంచ్ అభ్యర్థి అనందాస్ నాగరాజు








జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి డిసెంబర్ 09 మేజర్ న్యూస్): నాగరాజు మాట్లాడుతూ నర్మెట గ్రామాభివృద్ధి నా లక్ష్యం అని మండల బీజేపీ సర్పంచ్ అభ్యర్థి నాగరాజు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలో ప్రజలతో ఆయన మాట్లాడుతూ నర్మెట గ్రామ సర్పంచ్ గా ఉంగరం గుర్తుకు అత్యధిక ఓట్లు వేసి గెలుపించగలరు అని కోరారు. గ్రామంలో నెలకొన్న బస్టాండ్ మరియు మహిళలకు మూత్రశాలలు సమస్యలను పరిష్కరిస్తానని, అదర్శ గ్రామంగా జిల్లాలో మొదటిగా ఉండేట్లు చూస్తానని అన్నారు. వృద్ధుల కోసం, యువతకోసం, మహిళల కోసం ప్రత్యేక కార్యాచరణ చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బైరగోని ఆంజనేయులు గౌడ్ మండల మాజీ అధ్యక్షులు రంగు మురళి గౌడ్ మహిళా మోర్చా అధ్యక్షురాలు కొంపెల్లి అశ్విని మనకి బాత్ అధ్యక్షుడు గంగా గాల్ రెడ్డి పాతూరి నారాయణరెడ్డి బొక్క సునీల్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.